



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప
మరియు
అన్నమయ్యజిల్లా

సోమవారం 19 జనవరి 2026

పేజీలు - 08


## కేసు ముగిసింది
# గుండె ఆగింది

**కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్;** న్యాయస్థానాల్లో వెలువడే తీర్పులు ఫైళ్లలో ఒక సంఖ్యగా ముగిసిపోతాయిగానీ వాటి ప్రభావం కొన్ని కుటుంబాలకు శాశ్వత గాయంగా మిగిలిపోతుంది. అలాంటి ఒక విషాదకర సంఘటన రాజంపేట ప్రాంతంలో తాజాగా చోటుచేసుకుంది. తాళ్లపాక రెవెన్యూ గ్రామంలో సంవత్సరాలుగా కొనసాగిన భూమి వివాద కేసులో తీర్పు కాపీ అందిన తర్వాత ఆ కేసులో భాగస్వామిగా ఉన్న కుటుంబ పెద్ద గోపుగారి చంద్రమౌళీశ్వర్ రెడ్డి తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యారు. ఆర్థిక ఆందోళన, న్యాయం దక్కలేదన్న భావన, భవిష్యత్తుపై భయం ఇవన్నీ ఒక్కసారిగా ఆయన ఆరోగ్యాన్ని కుంగదీసాయి. అప్పటికే గుండె జబ్బుతో ఉన్న ఆయన తీర్పు వెలువడిన రెండు రోజులకు కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు ఉన్నదంతా ఊడ్చిపెట్టి, కొత్త అప్పులు చేసి వారం రోజులపాటు తిరుపతిలో వైద్యసేవలు అందించినా ప్రయోజనం లేకపోయింది. ఆదివారం కన్నుమూసిన ఆయనకు సోమవారం తాళ్ల



పాక గ్రామంలో అంత్యక్రియలు జరగనున్నాయి. ఈ ఘటన, న్యాయవ్యవస్థలో నడిచే ప్రతి కేసు వెనుక కేవలం వాదనలు, ఆధారాలు మాత్రమే కాకుండా మనుషుల ప్రాణాలు, వారి భావోద్వేగాలు, ఆశలు, భయాలు కూడా ఉంటాయన్న కఠిన సత్యాన్ని గుర్తు చేస్తోంది.

## ప్రజల గుండెల్లో..
# చిరస్మరణీయుడు ఎన్టీఆర్

**రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు**



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రాయచోటి రూరల్ మండలం దిగువ అబ్బవరం గ్రామం కమ్మపల్లెలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచం గుర్తించేటట్లు చేసిన యుగ పురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారు ప్రవేశపెట్టిన అనేక పథకాలను పేద ప్రజలకు ఇప్పటికి అందిస్తున్న మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్ బాబుకి అభినంద నలు తెలిపారు. పార్టీ స్థాపించిన అనతికాలంలోనే అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ రాష్ట్ర ప్రజల సేవే పరమావధిగా ఆహర్నిశలు శ్రమించిన గొప్పనేత అని ప్రసాద్‌బాబు కీర్తించారు.

**ఎన్టీఆర్ గారి వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన కార్యక్రమం**

రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో గాలివీడు రోడ్డు టిడిపి కార్యాలయంలో టిడిపి మరియు కూటమి నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రసాద్ బాబుతో కలిసి మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ..మిగతా 2పేజీలో

## అన్నగారికి
# ఘన నివాళులు

**తెలుగుదనానికి ప్రతిరూపం ఎన్టీఆర్**

**మనిషి, దైవం కలగలిగే ప్రతిరూపం అన్న ఎన్టీఆర్**

**ఆయన అడుగుజాడల్లోనే ప్రజాసేవ**

**ఆయన స్థాపించిన పార్టీలో కొనసాగడం తమ అదృష్టం**

**రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు**

**రాజంపేట,మేజర్‌న్యూస్:** ఆంధ్రుల అన్నగా, పేదల పెన్నిధిగా, తెలుగు ప్రేక్షకులకు ఆరాధ్య దైవముగా నిలిచిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు చిత్ర పరిశ్రమ ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు రాజంపేట నియోజకవర్గం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ప్రభంజనం అని, తెలుగువాడి ఆత్మగౌరవానికి నిలువటద్దం ఎన్టీఆర్ అని కొనియాడారు.సామాజిక న్యాయం ప్రజా సంక్షేమంపై అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని తెలియజేశారు. ఆదివారం నాడు రాజంపేట పట్టణం, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ..మిగతా 2పేజీలో



## ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన
# ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి

**ఎన్టీఆర్ ఆశయాలు అందరికీ ఆచరణీయం**

**బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతికి అభినందన మాల**



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** విశ్వవిఖ్యాత నట సార్వభౌమ. రాజకీయ దురంధరుడు, తెలుగోడి వాడి, వేడి ఢిల్లీ పుర వీధుల్లో ప్రకంపనలు సృష్టించిన తెలుగు బిడ్డ, ఆంధ్రుల ముద్దుబిడ్డ, అభిమాన నా యకుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మండలంలోని రేపల్లె గ్రామంలో నాయకులు కార్యకర్తలు అభిమానుల కోలాహలంలో కమలాపురం శాసనసభ్యులు, పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చేతుల మీదుగా ఎన్టీ ఆర్ విగ్రహ ఆవిష్కరణ జరగడం విశేషం.. ఈ సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు, ..మిగతా 2పేజీలో

## అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే
# చర్యలు తప్పవు..!

**అనధికారిక లేఅవుట్ల నిర్మాణాలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది**

**కమిషనర్ నరసింహారెడ్డి**




**బద్వేల్, మేజర్‌న్యూస్:** అనుమతులు లేకుండా అనధికారిక నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు అని మున్సిపాలిటీ అనుమతి లేకుండా అనధికారికంగా లేవట్లలో నిర్మాణాలను ప్రత్యేక చర్యలు చేపట్టి ఇలాం టి నోటీసులు లేకుండా తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ నర్సిం హారెడ్డి హెచ్చరించారు. అందులో భాగంగా అనధికారక లే-అవుట్ ల క్రమబద్ధీకరణ పథకం-2020లో భాగంగా ఈరోజు చెన్నంపల్లి రెవిన్యూ గ్రామ పొలం సర్వేనెంబర్ 1528, 1534, 1535, 1536, 1537 నందు గల లేఔట్‌ను కమీషనర్ మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది విజిట్ చేయడం జరిగినది.ఇప్పటి వరకు ..మిగతా 2పేజీలో

## అన్న గారికి ఘన నివాళులు

(మొదటి పేజీ తరువాయి)



ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రతి తెలుగువాడి ఆత్మగౌ రవం, ప్రజాహిత పాలనకు నిలువెత్తు రూపం ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు.ఆయన ఒక వ్యవస్థ అని తెలిపారు. మహిళల,బడుగు వర్గాల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు,అట్టడుగు వర్గాలకు సంక్షేమాన్ని అందించేందుకు.మహిళలకు ఆస్తి హక్కు,బీసీలకు రిజర్వేషన్లు,రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో సమసమాజ స్థాపనకు బాటలు వేసిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనందరం కృషిచేద్దాం అని ఈ సందర్భంగా చమర్తి తెలియజేసారు.

**ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదానం**

పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి,ఎన్టీఆర్ అని చమర్తి కీర్తించారు.పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,నటసార్వభౌమ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు.పేద ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అందించి వారి గుండెల్లో ఎన్టీఆర్ నిలిచిపోయారని,తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఒక ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు.

వైకాపా ప్రభుత్వ హయాంలో పేదలకు ఒరిగిందేమీ లేదని రాష్ట్రం అధోగతి పాలైదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు,చైర్మన్ లు,పార్లమెంట్ కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు,మాజీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కారణజన్ముడు ఎన్టీఆర్

### ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు హరిప్రసాద్, గోవర్ధన్

**కడప రూరల్, మేజర్‌న్యూస్:** సినీ వినీలాకాశంలో ధ్రువతారగా వెలిగి, రాజకీయాల్లో చరిత్ర తిరగరాసిన కారణజన్ముడు నందమూరి తారక రామారావు అని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డిలు కొనియాడారు. ఎన్టీఆర్ 30 వ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలో ఎన్టిఆర్ కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి, కొండాయపల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి ఆదివారం తెలుగు తమ్ముళ్లు గజమాలలు వేసి అన్నకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు నినాదంతో ఎన్టీఆర్ 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం 9 నెలల వ్యవధిలో అధికారం చేపట్టి, కిలో రెండు రూపాయలు బియ్యం పథకాన్ని ప్రారంభించి పేదల ఆకలి తీర్చిన మహోను భావుడు ఎన్టీఆర్ అని వారు గుర్తు చేశారు. పేదల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను పేదల వద్దకు పరుగులు తీయించారని చెప్పారు. పక్కా గృహాల నిర్మాణం, ఆడబిడ్డలకు తండ్రి ఆస్తిలో హక్కు కల్పించారన్నారు. రాయలసీమ దత్తపుత్రుడు అని చెప్పుకొని సీమ కు తెలుగు గంగ ప్రాజెక్టు రూపక˘ల్పన, ఆర్‌టిపిపి థర్మల్ ప్రాజెక్టును తెచ్చారన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన కిలో రెండు రూపాయలు బియ్యం పథకం, అన్ని రాష్ట్రాలలో అమలు అవు తుందని చెప్పారు. బిజెపి రాష్ట్ర నాయకులు బాలకృష్ణ యాదవ్ ,టిడిపి నగర మాజీ అధ్యక్షులు శివ కొండా రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ రంగాల్లో ఎన్టీఆర్ తీసుకువచ్చిన మార్పులు రాష్ట్రాన్ని ప్రగతి పదం వైపు దూసుకు వెళ్లేలా చేశా యని అన్నారు. పేదలకు పట్టెడు అన్నం పెట్టగలిగిన నాడే



దేశానికి నిజమైన స్వాతంత్రం అన్న ఎన్టీఆర్, బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చిన మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కీర్తించారు. అనంతరం ఎన్టీఆర్ కూడలిలో గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో మాజీ జిపి గుర్రప్ప, కాసిం, పలువురు రక్త దానం చేయగా, సర్వజన ఆసుపత్రి, రక్త నిధి సిబ్బంది దాతల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులతు, ఎన్టీఆర్ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు...!

(మొదటి పేజీ తరువాయి)

ఈ లేఔట్ నందు ఎటువంటు ప్లాట్ లు రెగ్యులరైజ్ కోసం దరఖాస్తులు నమోదు చేయబడలేదు అందువలన చెన్నంపల్లి రెవిన్యూ గ్రామ పొలం సర్వే నెంబర్ 1528, 1534,1535,1536,1537 నందు గల లేఔట్ ను పూర్తిగా తొలగించడం జరిగినది.సదరు లేఔట్ నందు ఎటువంటి క్రయ విక్రయాలు జరగకుండా సబ్ రిజిస్ట్రార్ వారికి లెటర్ రాయడం జరిగినదనీ మున్సిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి తెలిపారు.బద్వేల్ పురపాలక సంఘం లోని 16 అనధికారిక లే అవుట్ ల ఉన్న ప్లాట్లు మరియు వ్యక్తిగత ప్లాట్ యజమానులు ఎల్ఆర్ఎస్ - 2020 ద్వారా దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందగలరని తెలపడం అయినది. పలుమార్లు తెలిపినప్పటికీ ఇంకా కొంతమంది ాాా నందు దరఖాస్తు చేసుకోలేదు.అటువంటి ప్లాట్లు క్రయవిక్రయాలకు గానీ ,ప్లాన్ అప్రూవల్ కు గాని చెల్లుబాటు కావుఅట్లు లేనిచో ఎటువంటి నోటీసులు జారీ చేయకనే సదరు ప్లాట్లు నందు కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు

## విగ్రహా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

నాయకుల సమక్షంలో శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ,, దేశంలో ఏ ప్రాంతీయ పార్టీ కూడా సంస్కరణలు అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని అలాంటి సమయంలో నందమూరి తారకరామారావు పార్టీని స్థాపించి ఒకే సిద్ధాంతం పై నడుస్తూ పేదవాడు సుఖ పడాలి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరాలి, అందించాలి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి అన్న భావనతో ఆనాడు ఎన్టీ రామారావు ప్రవేశపెట్టిన కిలో రెండు రూపాయల పథకం ఓ సంచలన మని ఆ క్రమంలోనే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధిపై పోటీ పడుతూ చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం, అదే వర వడి ని అదే సిద్ధాంతాలను, రకరకాల పథకాలను పేదలకు చేరుస్తూ ఉండటం సంతోషకరమైన విషయమని ఇప్పటికీ కూడా దేశంలో అత్యధిక పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని కొనియాడారు... ఇక విగ్రహ వ్యవస్థాపకుడు బాలకృష్ణ యాదవ్ దంపతులను శాసనసభ్యులు సన్మానించడం, అలాగే విగ్రహ ఆవిష్కరణకు సహకరించిన మండల అధ్యక్షుడు ఎస్. పి.జి. ఆర్, కు ఆ ప్రాంత ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో, స్థానిక ఎస్సై తులసి నాగప్రసాద్, పొలతల దేవస్థానం చైర్మన్ సిరిగిరెడ్డి రాజారెడ్డి, మాజీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, నాయకులు అన్నమయ్య, నంది మండలం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పెట్రోల్ బంక్ యజమాని నాగ మల్లారెడ్డి, పెండ్లిమర్రి మాజీ ఎంపీటీసీ నాగ మల్లారెడ్డి, స్థానిక నాయకులు మిట్ట సాంబ శివారెడ్డి నల్లయ్య గారి పల్లె ప్రతాపరెడ్డి, చీమల పెంట సర్పంచ్ ప్రతాపరెడ్డి, రెడ్డి పల్లె శివారెడ్డి, ప్రతాపరెడ్డి, కొండారెడ్డి పల్లె శివారెడ్డి, నాగ భూషణ్ రెడ్డి, పార్థసారథి, కొత్త సంగటి పల్లి శివ కోటిరెడ్డి, అయ్యవారు రెడ్డి, రేపల్లె నాగ సుబ్బయ్య యాదవ్, బయన్న యాదవ్, రాజు యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్

(మొదటి పేజీ తరువాయి)



ఆంధ్రుల అన్నగా పిలవబడే ఎన్టీఆర్ని తెలుగు తమ్ముళ్లు ఘనంగా స్మరించుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సుమారు 260 మంది రక్త దానం చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన వేలాది మందికి అన్నదాన కార్యక్రమం చేశారు.

**ఘనంగా ప్రసాద్ బాబు జన్మదిన వేడుకలు**



రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుండి విచ్చేసిన టిడిపి మరియు కూటమి నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సింగిల్ విండో ఈశ్వరయ్య దివ్యాంగులకు నిత్యవసరాల వితరణ

### దాతల చేయూత దివ్యాంగుల జీవితాలకు సంపూర్ణ భవిత మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్

**పులివెందుల, మేజర్‌న్యూస్:** ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన ఒక అంధవికలాంగుడిని, అంధమహిళల వరల్డ్ కప్‌లో విజేతలైన భారతీయ మహిళా అంధులను, ప్యారా ఒలంపిక్స్‌లో తమ అద్భుతమైన ప్రతిభతో స్వర్ణపతకాలు సాధించిన తీవ్రవికలాంగులను స్ఫూర్తిగా తీసుకొని, మనదివ్యాంగులు వివిధ రంగాలలో తమ శక్తిసామర్థ్యాలను నిరూపించుకొని, నిజజీవితంలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు, అటువంటి ప్రత్యేక ప్రతిభావంతులైన దివ్యాంగులకు తమ తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ పేర్కొన్నారు. ప్రముఖ వైఎస్ఆర్సిపి సీనియర్ నేత సింగిల్ విండో ఈశ్వరయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళితో కలిసి ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు సమకూర్చిన నిత్యవసర సరుకులను 20 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ పులివెందుల మండలం వెంకటాపురం గ్రామంలో పేద కురుబ కుటుంబంలో జన్మించి, ఎంతోకష్టపడి, శ్రమకోర్చి, స్వయంకృషితో ఉన్నత స్థాయికి ఎదిగి, సేవాతత్పరతతో తానుసంపాదించిన దాంట్లో కొంత మొత్తాన్ని అనాథలు, నిరుపేదలు, వికలాంగులకు ప్రతి ఏటా సమాజసేవా కార్యక్రమాలు చేపడుతున్న ఈశ్వరయ్య నిండు నూరేళ్లు,



ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, ధర్మవరం వికలాంగుల సంఘం నాయకులు ఆంజనేయులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు భోజనం పొట్లాలు పంపిణీ



రాజంపేట మేజర్ న్యూస్: ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ బి.సునీల్ తల్లి బాలిపోగు వెంకటసుబ్బమ్మ నాలుగవ వర్ధంతిని పురస్కరించుకొని గ్రాండ్ మాస్టర్ సునీల్ ఆధ్వర్యంలో ఆదివారం రాజంపేట పట్టణంలోని రైల్వే స్టేషన్, సబ్ కలెక్టర్ కార్యాలయం మరియు ఆర్టీసీ బస్టాండు సమీపంలోని నిరాశ్రయులు, పేదలు, బిక్షకులకు భోజన పొట్లాలు పంపిణీ చేశారు చేశారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ తన తల్లి వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడంలోనే ఆత్మసంతృప్తి ఉంటుందని, తన తల్లికి ఉత్తమ గతులు అందేలా భగవంతుడు కటాక్షించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు అనిల్, అమర్ నాథ్, కార్తిక, చైతన్య, శిఖర్, అక్షర తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీ రామారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించిన టిడిపి శ్రేణులు



పీలేరు మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు వర్ధంతిని ఆదివారం పీలేరు లోని స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణంలో ఘనం గా జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటిపల్లి బాబు రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి, చేపల సూరి మాట్లాడుతూ, ప్రపంచ స్థాయిలో తెలుగువారి ఆత్మ గౌరవాన్ని, అభ్యున్నతిని చాటిన ఏకైక మహనీయుడు ఎన్టీ రామారావు అని ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజలకు ఎన్నో విప్లమాత్మకమైన సంక్షేమ పథకాలను పెట్టి అమలు చేశారని ప్రత్యేకించి ఆస్తులలో మహిళలకు కూడా సమాన హక్కు కల్పించిన ఏకైక వ్యక్తి అని రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని, మండలాల వ్యవస్థ ఏర్పాటు, గ్రామ కరణాలు, మునసబ్బు వ్యవస్థ రద్దు పీలేరులో రైతుల సంక్షేమానికి తిరుపతి రోడ్డులో నూనె విత్తుల ఉత్పతి కర్మాగారాన్ని ఏర్పాటు చేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని వీరు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కోటపల్లి శ్రీనాథ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ఎల్లెల రెడ్డప్ప రెడ్డి, ఇందిరమ్మ కాలనీ బొజ్జి రెడ్డి, వెంకటగిరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం

### స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ ఆధ్వర్యంలో కార్యక్రమం



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్; ముకుందా ఆశ్రమం లోగల అనాథ శరణాలయంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావకర్త నటసార్వభౌమ ఎన్టీ రామారావు 30వ వర్ధంతి సందర్భంగా క్లాస్ 1 ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వి రమణ ఆధ్వర్యంలో గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆలూరి వెంకటసుబ్బయ్య మండల ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్బరాయుడు క్లస్టర్ కోకన్వీనర్ సాదు శ్రీనివాసులు కొండమాచు పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రపాల్ యూనిట్ ఇన్చార్జి రాజారెడ్డి కొత్తపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల ప్రతిపాదనలపై బహిరంగ వేదిక



పీలేరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ చార్జీల ప్రతిపాదనలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ పీలేరు డివిజన్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఏపీ ఈ ఆర్ సి సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదిక కోసం ఈనెల 20న కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. 22, 23 తేదీల్లో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం 27న కర్నూల్ లోని ఏపీ డి ఆర్ సి కార్యాలయం లోనూ ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని ఆయన అన్నారు. ఆయా తేదీల్లో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, తిరిగి రెండు నుంచి సాయంత్రం నాలుగున్నర వరకు ఈ కార్యక్రమం జరగనున్నట్లు ఆయన అన్నారు. ఆయా వేదికల వద్ద నేరుగా తమ అభిప్రాయాలను చెప్పవచ్చునని ఆయా జిల్లాల్లోని సమీప విద్యుత్ సర్కిల్ కార్యాలయం లేదా డివిజన్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు కూడా తెలిపారు. దీని ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని ఈ ప్రజాభిప్రాయ సేకరణ ప్రజలు వీక్షించేలా ప్రత్యక్ష ప్రసారం జరుగుతుందని ఆయన అన్నారు.

# యుగ పురుషుడు కారణజన్ముడు అన్న ఎన్టీఆర్

**- ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు - మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి టిడిపి మండల అధ్యక్షులు శివ ప్రసాద్ రెడ్డి**

సంబేపల్లి మేజర్ న్యూస్ : విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు పద్మశ్రీ అవార్డు గ్రహీత యుగపురుషుడు కారణజన్ముడు అన్న నందమూరి తారక రామారావు అని మాజీ జడ్పిటిసి మల్లు నర్సారెడ్డి మండల టిడిపి అధ్యక్షులు వంగిమల్ల శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా సంబేపల్లిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టిడిపి మండల అధ్యక్షులు వంగిమల్ల శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ అని కొనియాడారు. నేడు మన ముందు లేకపోయినా ఆంధ్రుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు అన్నారు. సినీరంగంలో శ్రీకృష్ణుడు శ్రీరాముడు లాంటి పాత్రలతో ప్రజల మనసుల్లో దేవుడి స్థానం సంపాదించారన్నారు. అనతి కాలంలోనే టిడిపి పార్టీని స్థాపించి ముఖ్యమంత్రిగా దేశ రాజకీయాల్లో తన కంటూ ముద్ర వేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. పేద విద్యార్థుల కోసం అనేక గురుకుల పాఠశాలలను ప్రారంభించారన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకంతో ప్రజల ఆకలి బాధను తీర్చారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా మండల వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. ఈ



కార్యక్రమంలో దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్ కూనాసి సుబ్బరాజు యాదవ్, మాజీ మండల ఉపాధ్యక్షులు పొత్తూరి రవీంద్రనాయుడు, మాజీ సర్పంచులు ప్రభాకర్ నాయుడు, గోపాల్, పిఎన్ కాలనీ గ్రామ టిడిపి అధ్యక్షులు కొండమర్ల రామచంద్ర నాయుడు, టిడిపి నాయకులు మాదం బసిరెడ్డి, కాటంరాజు, శ్రీరాములు నాయుడు, గిద్దయ్య పలువురు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీ రామారావుకు ఒంటిమిట్టలో తెలుగు తమ్ముళ్ల ఘన నివాళి

ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సృష్టికర్త, దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన మహానేత నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆదివారం ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఒంటిమిట్ట బస్టాండ్ సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ నివాళి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేసిన మహానేత ఎన్టీ రామారావు అని కొనియాడారు. రాజకీయాలను ప్రజల గడప దాకా తీసుకెళ్లిన నాయకుడు ఆయనేనని తెలిపారు. పేదలకు భరోసా కల్పించే పథకాలు, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన పాలన ఎన్టీ రామారావు ప్రత్యేకతగా నిలిచిందన్నారు. 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీ రామారావు, పార్టీ పెట్టిన తొమ్మిది నెలల వ్యవధిలోనే 1982 / 1983లో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు. “తెలుగు వాడు అంటే ఏమిటో” దేశానికి చాటి చెప్పిన నాయకుడిగా, ఢిల్లీలోని జాతీయ పార్టీ నాయకులకు సైతం గట్టి సవాల్ విసిరిన ధీరుడు ఎన్టీ రామారావు అని తెలిపారు. ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యతను జాతీయ స్థాయిలో చాటిచెప్పిన తొలి నాయకుల్లో ఆయన ఒకరని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా పేదల పక్షాన నిలబడి పాలన సాగిస్తూ, అన్నపూర్ణ పథకం, సంక్షేమ కార్యక్రమాల ద్వారా కోట్లాది మంది ప్రజల హృదయాల్లో



చోటు సంపాదించుకున్నారని అన్నారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలకు ఎన్టీ రామారావు అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. తెలుగు జాతి ఉన్నంతకాలం ఆయన పేరు, ఆయన ఆశయాలు తెలుగు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని నాయకులు అన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ ఎస్పి రమణ, క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలకుంట ఈశ్వరయ్య, బీసీ సెల్ నాయకులు మీనుగా, వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య, టిడిపి సీనియర్ నాయకులు చింత గింజల సుబ్రహ్మణ్యం, నామాల వెంకటయ్య, వీరాంజనేయ రెడ్డి, బొబ్బిలి రాయుడు, సాలా బాదు బుజ్జి, ఎంపీటీసీలు సుంకేసుల భాష. టిడిపి యువ నాయకుడు పొట్టేటి,రాజారెడ్డి,బూర్సు శీను, కొత్తపల్లి అయ్యవారయ్య, తో పాటు పలువురు మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్.టి.రామారావు 30వ వర్ధంతి

పెనగలూరు మేజర్ న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం టిడిపి కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు 30వ వర్ధంతి పెనగలూరు మండల టిడిపి అధ్యక్షులు ఎంజర్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో స్వర్గీయ ఎన్టీ రామారావు యొక్క చిత్రపటానికి కార్యకర్తలు నాయకులతో కలిసి పూలమాలవేసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం మండలాధ్యక్షుడు నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీ రామారావు తెలుగు జాతి కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించి రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక సువర్ణ ఆధ్యాయాన్ని రచించారు అని అటు చలన చిత్రంలో ఇటు రాజకీయ రంగంలోనూ తనదైన శైలితో ప్రజలను ఆకట్టుకున్నారని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో



పతకమురి నరేష్ బాబు రాంప్రసాద్ నాయుడు కోలా మురళి, ధన, పాలూరి సుధా, రామ్మోహన్ నాయుడు, జిలకర సుబ్బయ్య మల్లయ్య పిచ్చయ్య మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మండల నలుమూలల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా నివాళి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీరాముల పేట వీధిలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం తెలుగు ప్రజల సినీ ఆరాధ్య దైవం, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌర వాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమలో అసమాన నటుడు ముఖ్యంగా పౌరాణిక పాత్రలలో అద్భు తమైన నటనతో శ్రీకృష్ణుడు, రాముడు, శివుడు మొదలైన పురాణ పాత్రల లో నటించి తెలుగు ప్రజల హృదయాలలో విశ్వ విఖ్యాత నటసార్వభౌ మగా చిరస్థాయిగా నిలిచిపోయి తెలుగు సినిమాకు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చారన్నారు. అలాగే తెలుగు జాతి ఆత్మగౌరవం అనే నినాదంతో 1982 లో తెలుగుదేశం పార్టీ స్థాపించి స్వల్ప కాలంలోనే ముఖ్యమంత్రిగా ఎన్నికై, ముఖ్యపాలన నిర్ణయాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్‌టి రామారావు ముఖ్యమంత్రిగా పేదల కోసం 2 రూపాయలకు కిలో బియ్యం పథకం మహిళలకు ఆస్తి హక్కులు, పంచాయతీరాజ్ బలోపేతం, సంక్షేమ రాజ్యానికి పునాది లాంటి ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి తెలుగు ప్రజల మన సులలో నిలిచిపోయారన్నారు. ఆయనను తెలుగు ప్రజలు శాశ్వతంగా గుర్తిం చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంజగల మధుసూదన్ బాబు,భోగా గంగాధర్ , కోట ఓబుల్ రెడ్డి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు గారి 30వ వర్ధంతి వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ మండల అధ్యక్షుడు మార్తల జగన్మోహన్ రెడ్డిలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంపొందించి తెలుగు క్యాతిని నలుదిశల వ్యాపింప చేశారు దేశ రాజకీయాల్లో తెలుగు వారు తీసుకోరని ఢిల్లీ పీఠంపై తెలుగు బిడ్డను కూర్చోబెట్టేందుకు రాజకీయాలకతీతంగా మద్దతు ఇచ్చారు పేదలకు రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి పేదవాడికి ఆకలి తీర్చిన పేదలదైవం అన్నఎన్టీఆర్ అన్నారు మహనీయునికి ఘన నివాళులు. అర్పించారు ఈ కార్యక్రమం లో మార్కెట్ యాడ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్, పులివెందుల మండల అధ్యక్షుడు మార్తల జగన్మోహన్ రెడ్డి వేంపల్లి ఇంచార్జ్ ముని రెడ్డి, శివ యాదవ్, మునయ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ మానస పత్రిక



**బ్రహ్మంగారి మఠం, మేజర్‌న్యూస్:** 2006లో కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు వరం లాంటిదని రాజ్యసభ మా జీ సభ్యుడు ముఖ్య అధి కార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకం దేశంలోని చారిత్రాత్మకమైనదని విప్లవాత్మకమైనదని అటువంటి పథకాన్ని బలహీన పరిచేందుకు బిజెపి ప్రభుత్వం చూడడం దుర్మార్గమన్నారు కేంద్ర వాటా తగ్గించుకొని రాష్ట్ర వాస్తవాలు 40 శాతానికి పెంచడం రాష్ట్రాలపై బరువు మోపటమేనని 10% చెల్లించలేని రాష్ట్రాలు 40% ఎలా చెల్లిస్తాయని ఆయన ప్రశ్నించారు అంతకుముందు ఆయన బ్రహ్మంగారిమఠంలోని వీరబ్రహ్మేం ద్రస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞాని మాత్రమే కాదని సంఘసంస్కర్త కూడా అని అన్నారు అనంతరం 12వ పీఠాధిపతి వెంకటాద్రిస్వామిని కలుసుకున్నారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి అశోక్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# చీకటి ఒప్పందాల వలనే మాజీ ఎమ్మెల్యే రాచమల్లు పోలీసులపై ప్రశంసలు

### టిడిపి మాజీఇంచార్జ్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కేవలం ఆయనకున్న చీకటి ఒప్పందాల వలనే పోలీసులపై ప్రశంసలు కురిపిస్తున్నారని టిడిపి మాజీ ఇంచార్జ్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో ముందుగా దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇటీవల విలేఖరుల సమావేశంలో వన్ టౌన్ సిఐ శ్రీరామ్ ను ప్రశంసించారని, ఇదంతా అతని బావమరిది, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డికి వన్ టౌన్ పరిధిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడం, టిడిపి పార్టీలో వుంటూ పోలీసులు వారికి అనుకూలంగా వ్యవహరించక పోతే ట్రాన్ఫర్ చేయించాలని వ్యక్తులతో ఆయనకున్న చీకటి ఒప్పందాల వలనే అని విమర్శించారు. ఆయన పోలీసులను ప్రశంసించారని సాకు చూపి వన్ టౌన్ సిఐని బదిలీ చేయించడమే లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు. గతంలో వారి పార్టీ అధికారంలో వుండి, ఆయన ఎమ్మెల్యే గా వున్న సమయంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ను బెదిరించిన వారిని ఎందుకు అరెస్టు చేయించలేదని, నిజాయితీగా పనిచేసే ఏఎస్పీ చక్రవర్తి ని బదిలీ చేయించడం, అప్పట్లో ప్రొద్దుటూరు టూ టౌన్ సిఐ ద్వారా ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు పెట్టించిన ఆయన ప్రస్తుతం టిడిపి పాలనలో పోలీసులు సమర్థవం తంగా విధులు నిర్వహించారని ఇలా రహస్య మిత్రుల కోసం రాజకీయా లు చేయడం తగదన్నారు. కోడ పందేలు, జూదం గురించి మాట్లాడే ఆయన కడప జిల్లాలో, పులివెందుల లో జూదాన్ని ప్రవేశ పెట్టింది వైసీపీ హయాంలోనే అని, ప్రొద్దుటూరు లో స్వయంగా రాచమల్లు ఇంట్లో, ఆయన నివాసానికి సమీపంలో ఓ పాఠశాల లో జూదం నిర్వహించిన రాచమల్లు ప్రస్తుతం వాటిపై విమర్శిస్తే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. గత వైసీపీ హయాంలో సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు కాక అష్టాచమ్మా, అంత్యాక్షరీ నిర్వహించారా అని ప్రశ్నించారు. ఇకపై తమ పార్టీ అది నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ విమర్శిస్తే తానూ పరుష పదజాలంతోనే విమర్శిస్తానని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకునిగా ప్రజల మనస్సు గెలవాలే తప్పా ఇలాంటి చర్యలను ప్రజలు స్వాగతించరని తెలిపారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

### కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్::** ఆదివారం పులివెందుల నియోజకవర్గం లోని లింగాల మండలంలోని చిన్నకూడాల దగ్గర పులివెందుల నియోజకవర్గ కాం గ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, లింగాల మండలాద్యక్షులు మోయిల్ల.శివ శంకర్ రెడ్డి ల అద్వర్యం లో మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకన్ని కొనసాగించాలని ఉపాధి హామీ కూలీలతో సమావేశమై మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వ హయంలో ఆచరణ లోకి వచ్చిన పథకానికి ఇప్పుడు బిజెపి ప్రభుత్వం నీరు కారుస్తుందని అన్నారు అంతేకాకుండా ఈ పథకాన్ని 2006 ఫిబ్రవరి 2 తేదీన బండ్లపల్లె గ్రామంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ, వైయస్ రాజశేఖర్ రెడ్డిలు ప్రారంభించారు. పేద బడుగు బలహీ నవర్గాలకు మేలు చేసే విధంగా ఈ పథకాన్ని రూపొందిస్తే ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం లేకుండా చేయాలని చూస్తుంది అన్నారు అంతేకాకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90% నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బం ది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వచ్చేవి అన్నారు అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు .ఈ కార్యక్రమంలో పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి,పులివెందుల నగర ఉపాధ్యక్షులు చంద్ర బాబు కాంగ్రెస్ నాయకులు సాయి,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** వడ్డెరులను ఎస్.టి జాబితాలో చేర్చి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు దేరంగుల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం బీసీ భవన్ లో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు.అజెండాలోని అంశాలను చర్చిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీ.వో లను అమలు చేయుటకు సత్వరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కార్యవర్గంలో మార్పులు చేర్పులు సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంప శివప్రసాదను ప్రత్యేక ఆహ్వానితులుగా బూర్సు వెంకటేశ్, జిల్లా ఉపాధ్యక్షులుగా చెల్లా రోశయ్య,జిల్లా కోశాధికారిగా దేరంగుల సుబ్బనర్సయ్య, ఒంటిమిట్ట,సిద్ధవటం కన్వీనర్లు గా దేరంగుల శ్రీనివాసులు,దేరంగుల శ్రీకాంత్ లను ఎన్నుకొన్నారు. అనంతరం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తల శ్రీను, గౌరవ అధ్యక్షులు జానకిరామ్, నగర అధ్యక్షులు రాయచోటి సుబ్రహ్మణ్యం, నాగసుబ్బన్న, ఎర్రన్న,సుబ్బరాయుడు, జిల్లా యువజన ఉపాధ్యక్షులు వల్లెపు ఆనంద్,గంప రమణయ్య తదితరులు పాల్గొన్నారు

## పోగొట్టుకున్న బ్యాగును బాధితునికి అప్పజెప్పిన పోలీసులు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప నగరంలోని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 13వ తేదీన ఆర్టీసీ కాలనీకి చెందిన శీలం నాగయ్య ( 41) మోటార్ సైకిల్‌లో ప్రయాణిస్తూ సుమారు రూ.4.5 లక్షల విలువ గల బంగారు చైన్ ఉన్న బ్యాగ్‌ను దారి మధ్యలో పోగొట్టుకున్నారు.బాధితుడు వెంటనే చిన్నచౌక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని సిఐ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంటనే స్పందించి సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టడం జరిగిందన్నారు. ఈ క్రమంలో బ్యాగ్ ఒక వ్యక్తికి దొరికినట్లు గుర్తించి, బ్యాగ్‌ను స్వాధీనం చేసుకొని ఆదివారం బాధితుడు శీలం నాగయ్యకు అప్పగించామని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది ఖాదర్ హుస్సేన్, ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీ నిత్య పూజ స్వామి తలనీలాల వేలం



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** కడప జిల్లా సిద్ధవటం మండలం వంతాటి పల్లి గ్రామం లంకమల అడవుల్లో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం సంబంధించిన మహాశివరాత్రి సందర్భంగా (14.02.2026 నుండి 16.02.2026 వరకు అనగా 3 రోజులకు గాను)భక్తాదులచ్చే సమర్పించే తలనీలాలు వేలం పాట ఈ నెల 3 మరియు 10 తేదీన సరైన పాట రానందువలన వాయిదా వేయడం జరిగినది దానిని తిరిగి ఈ నెల 20వ తేదీ మంగళవారం ఉదయం 11:00 గంటలకు సిద్ధవటం శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ మరియు ధర్మ కర్తల మండలి రాజేంద్రప్రసాద్ ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీధర్ తెలియజేశారు. ఈ వేలం పాటలో పాల్గొనదలచినవారు తలనీలలా కు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు, మిగిలిన షరతులు వేలం పాట సమయం లో తెలియజేస్తాము అని తెలిపారు.

## వెంకటేశ్వర ఆలయ నిర్మాణానికి రూ. 51516 విరాళం



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మన్నూరులో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీ గోదామహాలక్ష్మి సమేత ఐరావత ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, హైమావతి దంపతులు విరాళం అందజేశారు. మన్నూరు గ్రామస్తులతో పాటు పలువురు దాతల సహకారంతో నిర్మితమవుతున్న ఈ ఆలయ నిర్మాణానికి తమ వంతుగా 51516 రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశామని గంగనపల్లి వెంకటరమణ, హైమావతిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు తుంగా గోపాల్ రెడ్డి, లావనూరు సుబ్బరాయుడు, బైరిశెట్టి కొండయ్య, నారదాసు మధు, నారా మణి, దొంతెం శంకరయ్య, అనుములగుండం లక్ష్మయ్య, మల్లెల చిన్న నరసింహులు, సుబ్బలక్ష్మమ్మ, గంగనపల్లి జగతి, జాగృతీలు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపిని నడిపిస్తున్న రథసారధి సుగవాసి ప్రసాద్ బాబు

### - ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి కితాబు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీని సమర్ధవంతంగా ముందుకు నడిపిస్తున్న నాయకుడు సుగవాసి ప్రసాద్ బాబు అని ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) పేర్కొన్నారు. ఆదివారం రాయచోటిలో జిల్లా టిడిపి రథసారధి సుగవాసి ప్రసాద్ బాబు పుట్టినరోజు వేడుకలు పార్టీ నాయకులు,సుగవాసి కుటుంబ అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మదనపల్లి నుండి నాగూర్ వలితోపాటు రేగడ ప్రసాద్,ప్రవీణ్ రాయల్,చలపతి,మంజునాథ్,రెడ్డెమ్మ,నవీన్,చిప్పిలి చెంద్రాయుడు తదితరులు హాజరై సుగవాసి ప్రసాద్ బాబుని శాలువాతో సత్కరించి,పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ రాజకీయాలలో అత్యంత ప్రజాదరణ కలిగిన కుటుంబాలలో సుగవాసి కుటుంబం ఒకటన్నారు. ప్రజలకు ఎనలేని సేవలు చేసిన సుగవాసి పాలకొండరాయుడు రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న ప్రసాద్ బాబు ప్రజాసేవకు పునరంకితమవుతున్నారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఆయన అంకితభావంతో పనిచేస్తున్నారని తద్వారా అధిష్టానం వద్ద ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను అధిష్టానం గుర్తించి అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్ష బాధ్యతలను అప్పగించిందన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సుగవాసి ప్రసాద్ బాబు అనతి కాలంలోనే అందరి ప్రశంసలు అందుకుంటున్నారన్నారు. జిల్లాలో టిడిపి బలోపేతం,కార్యకర్తల శ్రేయస్సుకు అహర్నిశలు శ్రమిస్తున్న సుగవాసి ప్రసాద్ బాబు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్



**సిద్ధవటం, మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని టిడిపి మండల మాజీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి తెలిపారు, సిద్ధవటం మండలంలోని భాకరాపేట, సిద్ధవటం, ప్రధాన రహదారిలోని పరమాత్మ సేవా వృద్ధాశ్రమంలో ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1982లో తెలుగుదేశం పార్టీ స్థాపించి కిలో బియ్యం 2 రూ, అమలు చేసి పేద బలహీన వర్గాల కుటుంబాలకు అండగా నిలబడి వృద్ధులకు, వితంతువులకు మొట్టమొదటిగా పెన్షన్ పథకం అమలు చేసిన ఘనత నందమూరి తారక రామారావు కె దక్కుతుందని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన స్ఫూర్తితో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు రాబోయే రోజుల్లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా తాతకు తగ్గ మనవడు లాగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తున్నారు అని తెలిపారు సిద్ధవటం సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఢిల్లీ పాలన పై దండయాత్ర చేసి, రెండు తెలుగు రాష్ట్ర ప్రజల కోసం పార్టీ స్థాపించి బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేశారని ఆయన స్ఫూర్తితో నిరంతరం పార్టీ కోసం కృషి చేస్తామని తెలిపారు మాజీ మార్కెట్ చైర్మన్, సయ్యద్, జవహర్ భాష మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్,, రాజకీయ రంగంలో ఒక చరిత్ర సృష్టించి మహోన్నతమైన శక్తిగా ఆయన చరిత్ర సృష్టించి ప్రతి పేదవాడి హృదయాలలో నిలిచిపోయారని తాతకు తగ్గ మనవడుగా నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి పెట్టుబడులు తీసుకు రావడంలో ఆయనకు ఎవరు సాటి రారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం ఎన్టీఆర్ అమలు చేసిన పథకాలు, ఆయన చేసిన సేవలు గుర్తుపెట్టుకుంటూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టిడిపి పార్టీ కోసం కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో, దూదేకుల, సంక్షేమ ఫైనాన్స్, కార్పొరేషన్, డైరెక్టర్, డాక్టర్ నాగూర్ వీరభద్రుడు, బీసీ సెల్ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి,కాడే శ్రీనివాసులు నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు, శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ ఎంపీపీ, నరసింహారెడ్డి, టిడిపి మండల మాజీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, టిడిపి మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి, వీరనాల రామచంద్రయ్య, మండల క్లస్టర్ కో కన్వీనర్, శంకర్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఎసి సెల్ మహిళా అధ్యక్షురాలు కోటపాటి సుబ్బమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు కమల్ బి , శేఖర్ రెడ్డి, పిచ్చిరెడ్డి, మల్లు పెద్ద వెంకట సుబ్బారెడ్డి, బత్తిన వెంకటయ్య, బొగిడి వారి పల్లె మహేశ్వర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి , మాధవరం యూనిట్ ఇన్చార్జి బషీర్, హరి ప్రసాద్, భాకరాపేట గిరి ఏం బాల నరసింహులు, కాడే రెడ్డియ్య నాయుడు, నాయుడు వెంకట్, మురళి రాయల్, తదితర మండల టిడిపి కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్‌ను సన్మానించిన జి పి. ఆదినారాయణ



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** రాష్ట్ర సమాచార హక్కు కమీషనర్ గా ఎంపికైన సీనియర్ న్యాయవాది రవి యాదవ్ ను జిల్లా కోర్టు ఇన్చార్జి జీ. పి జి. ఆదినారాయణ శుక్రవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలతో సన్మానించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ న్యాయవిభాగంలో సుదీర్ఘకాలం పని చేసి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో హెూంశాఖ తీపి గాను, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గవర్నమెంట్ న్యాయవాదిగా పనిచేసే, పలు రకాలైన పోలీస్ కేసులు, అలాగే మున్సిపాలిటీ శాఖకు సంబంధించిన పలు కేసులను హైకోర్టులో తన వాదనలు వినిపించి ఎన్నో కేసులను పరిష్కరించారు, అలాగే రాష్ట్ర పోలీస్ శాఖకు హైకోర్టులో గవర్నమెంట్ లీడర్ గా సుదీర్ఘకాలం పనిచేసి పోలీసు కేసులను సైతం పరిష్కరించి న్యాయం నిపుణుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈయన తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ, అలాగే తెలుగుదేశం పార్టీ అనుబంధ న్యాయవిభాగంలో కీలక పదవులను నిర్వహించారు. ఈయన పార్టీకి వివిధ శాఖలకు గవర్నమెంట్ న్యాయవాదిగా పనిచేస్తూ ఎన్నో కేసులను పరిష్కరించినందుకు ఇతని సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ లు ఈయనను రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ గా నియమించారు పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈయన రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ గా రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు చేసి కీర్తి ప్రతిష్టలను సంపాదించుకోవాలని తీపి ఆదినారాయణ కోరుకొన్నారు.

## రైల్వే కోడూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో ఎన్టీఆర్‌కు ముక్కా రూపానంద రెడ్డి, అరవ శ్రీధర్ , ముక్కా సాయి వికాస్ రెడ్డీ ఘనంగా నివాళులు అర్పించారు. తిరుపతిజిల్లా రైల్వే కోడూరులో ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అని తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి, ఆంధ్ర రాష్ట్ర రాజకీయాలకు దిశా నిర్దేశం చేసి రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఓ సువర్ణ అధ్యాయాన్ని లెక్కించిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుంని ఆయన అన్నారు. ఆయన ఆశయ సాధకులుగా ఈనాడు మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఆ తండ్రి ఆశయాలకు అనుగుణంగా లోకేష్ ఉత్తమ నాయకుడిగా ఎదుగుతున్నారు. పేదల కోసం ఎన్టీఆర్ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని ఆయన తెలిపారు. అరవ శ్రీధర్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కృషితో ఇప్పుడు మన రాష్ట్రం ప్రగతి పథంలో నడిపిస్తోందని పేర్కొన్నారు. ఈ ఇద్దరి సారథ్యంలో ఆశించిన రాష్ట్రం నిర్మితం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం,ఆకేపాటి సుకుమార్ రెడ్డి తో పాటు ఐదు మండలాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి



**పీలేరు మేజర్ న్యూస్ :** స్వచ్ఛమైన రాజకీయాలకు స్ఫూర్తి దాత శ్రీ ఎన్టీఆర్ విశ్వ విఖ్యాత గాంచిన నటసార్వభౌముడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఘన నివాళులర్పించిన కూటమి శ్రేణులు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి శ్రేణులు శ్రీ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అందులో భాగంగా పీలేరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామమూర్తి ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు శ్రీ ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానటుడుగా ప్రజా నాయకుడిగా చరిత్ర సృష్టించిన యుగ పురుషుడు శ్రీ ఎన్టీఆర్ అని ఆయన పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహా నాయకుడిగా తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు ,అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సుగవాసి ప్రసాద్ బాబు జన్మదిన సందర్భంగా టీడీపీ నాయుకులు, కార్యకర్తల సంబరాలు



చిన్న మండేం. మేజర్ న్యూస్ : రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు మరియు మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు గారి జన్మదిన సందర్భంగా చిన్నమండెం లో టీడీపీ యువ నాయకుడు తౌహీద్ ఖాన్ ఆధ్వర్యంలో టీడీపీ నాయుకులు కార్యక యువకులు కేక్ కట్ చేసి ప్రసాద్ బాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రామయ్య. మక్బూల్ బాషా.షాబుద్దీన్ ఖాన్. సైఫుల్ల ఖాన్.వాజీద్ ఖాన్.రంగా. చిన్ను.ఫయాజ్.ఖాదర్ బాషా.జై శంకర్.జాఫర్ ఖాన్.తంజీద్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి యువతే ఆయువు పట్టు

### జాతీయ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ లెనిన్



కడప టౌన్, మేజర్‌న్యూస్ : యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరగనున్న సందర్భంగా ఆదివారం జాతీయ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ లెనిన్ ప్రసాద్ కడప కాంగ్రెస్ యువతను కలవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఎన్ డి విజయ జ్యోతి ఆదేశాలననుసరిస్తూ, కడప నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్,యూత్ కాంగ్రెస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సుశీల్ కుమార్ కలిసి లెనిన్ ప్రసాద్ ను స్వాగతించారు. రాబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా లెనిన్ ప్రసాద్ యూత్ కాంగ్రెస్ నందు పోటీ చేయు ఆశావాహులను కలవడం జరిగింది. ఈ ఎన్నికల పద్ధతులను వివరించడం జరిగింది. పోటీ చేయు వారికి ఉత్సాహపరుస్తూ వారు మాట్లాడటం జరిగింది. కాంగ్రెస్ కు ఆయూ పట్టు లాంటిది యూత్ కాంగ్రెస్ అని మనము ఉత్సాహంగా ఉల్లాసంగా ముందుకు సాగాలని, రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడం మన లక్ష్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఆయనను సత్కరించారు. యువ నాయకులు కరీం,సిద్ధిక్, మస్తాన్ వల్లి, సుబ్రహ్మణ్యం, మహమ్మద్ సోహెబ్, షేక్ సోయాబ్, అబ్బాస్, డివిజన్ ఇన్చార్జులు జాబిర్ అలీ, అంజన్ కుమార్, షామీర్ హుస్సేన్, సర్దార్ భాష, అట్లూరు మండల ప్రెసిడెంట్ గంగయ్య తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దొండ్ల వాగు తాడు - పిల్లల ఆరోగ్యానికి రక్షణ



లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని దొండ్లవాగు గ్రామంలోని ఒక ప్రత్యేకమైన సంప్రదాయం కొనసాగుతోంది. ఈ గ్రామంలో, పర్వతం అంకన్న చేతుల మీదుగా పుట్టిన శిశువుల నుంచి దాదాపు 15 ఏళ్ల వయస్సు వరకు పిల్లల వరకు మెడలో ఒక ప్రత్యేక తాడు వేయించే ఆచారం ఉంది.

ఈ తాడు వేయించుకోవడం వల్ల బాలగ్రహం, ఏళ్ల సందు సమస్యలు, చంటి పిల్లలు ఎక్కువగా ఏడ్చే సమస్యలు వంటి అనేక ఇబ్బందులు నయం అవుతాయని గ్రామ ప్రజల విశ్వాసం. దొడ్ల వాగు తాడు వేయిస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని చుట్టుపక్కల గ్రామాల తల్లిదండ్రుల నమ్మకం, ఈ సంప్రదాయాన్ని నమ్మే వారు కేవలం కడప జిల్లా నుంచే కాకుండా బెంగళూరు, హిందూపురం, అనంతపురం, చిత్తూరు తదితర ప్రాంతాల నుంచి కూడా దొండ్లవాగు గ్రామానికి వస్తుంటారని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా అమావాస్య రోజున ఈ తాడుకు విశేష ప్రాధాన్యత ఉండగా, ఆ రోజు పెద్ద సంఖ్యలో ఈ తాడు వేయించుకునేందుకు తెల్లవారుజామున 5:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు వారి దగ్గరకు వచ్చి పిల్లలకు ఈ తాడు వేయించుకొని వెళుతూ ఉంటారు. ఈ తాడు వేయించే రోజులు ప్రతి ఆదివారం, మంగళవారం మరియు గురువారం ఈ తాడు వేయించే కార్యక్రమాలు నిర్వహిస్తామని అంకన్న తెలిపారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్చవద్దు - ధ్రువకుమార్ రెడ్డి డిమాండ్



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని చిన్నకుడాల గ్రామంలో ఆదివారం పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, లింగాల మండలాధ్యక్షులు మోయిల్ల శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో అమలులోకి వచ్చిన ఈ పథకానికి ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం నీళ్లు కారుస్తోందని విమర్శించారు. ఈ పథకాన్ని 2006 ఫిబ్రవరి 2న బండ్లపల్లె గ్రామంలో మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ, వైయస్ రాజశేఖర్ రెడ్డి కలిసి ప్రారంభించారని గుర్తు చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు చేసే విధంగా రూపొందించిన ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రకారం కేంద్రం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు సమకూర్చుతున్నందువల్ల ఇప్పటివరకు కూలీలకు పని లభించడంతో పాటు కూలీల సొమ్ము నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలిపారు. కానీ విబి జీ రామ్ జీ చట్టం అమలైతే కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాల్సి ఉంటుందని, దీని వల్ల రాష్ట్రాలు ఈ భారం భరించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, పులివెందుల నగర ఉపాధ్యక్షులు చంద్రబాబు, కాంగ్రెస్ నాయకులు సాయి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకున్న లింగారెడ్డి పల్లె మురళీకృష్ణ కోలాట బృందం



కలసపాడుమేజర్ న్యూస్ : కడప జిల్లా కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామంలో ఉన్న వారు మురళీకృష్ణ కోలాట బృందం వారు సంక్రాంతి పండుగలో భాగంగా 18వ తేదీ ఆదివారం శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో కోలాట నృత్యం చేసి అందరిని ఆనందింప చేశారు. ఈ కోలాట బృందం తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న స్వామి రంగయ్య ఆధ్వర్యంలో, కీర్తిశేషులు కళా రత్న అవార్డు గ్రహీత శ్రీ భజన పుల్లయ్య అల్లుడు ప్రసాద్ సారథ్యంలో చక్కటి కోలాటాన్ని అందించారని దేవస్థాన ఆలయ ధర్మకర్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సైలకు బైబిల్ బహుకరించిన పాస్టర్ మహేష్ బృందం



కడప టౌన్, మేజర్ న్యూస్: కడప నగర తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జే. మోహన్ కుమార్ గౌడ్ కి ఆదివారం ఆత్మీయ సత్కారం జరిగింది. 48 డివిజన్ కృపా కాలనీకి చెందిన న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, కుమారులు పి.రవితేజ, శాంతి రాజు, బుడగజంగం రాష్ట్ర నాయకులు ధూపం రాజు లు ఎస్సై ని మర్యాదపూర్వకగా కలిసి, బైబిల్ గ్రంథాన్ని అందించిన అనంతరం ఘనంగా శాలువాతో సత్కరించి, వారి పదవీ కాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఇదే సందర్భంగా, ఇక్కడి నుండి బదిలీపై వెళుతున్న ఎస్సై తాహిర్ హుస్సేన్ ను కూడా వారు ప్రత్యేకంగా సన్మానించారు. గతంలో ఆయన అందించిన సేవలను పాస్టర్ పి.మహేష్ కొనియాడారు. బదిలీ అయిన అధికారికి,నూతనంగా వచ్చిన అధికారికి మధ్య జరిగిన ఈ ఆత్మీయ సమావేశం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాస్టర్ పి. మహేష్ మాట్లాడుతూ.. నూతన ఎస్సై మోహన్ కుమార్ గౌడ్ బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ వ్యవస్థపై ఇంకా నమ్మకాన్ని పెంపొందించాలని విన్నవించారు

## వనం భావి వద్ద శ్రీకాశిరెడ్డి నాయన జన్మదిన వేడుకలు



లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని లింగాల గ్రామంలో వనంబావి సమీపంలో వెలసిన శ్రీ కాశిరెడ్డి నాయన స్వామి జన్మదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో, అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంతో ఉత్సవ కళను సంతరించుకుంది. శ్రీ కాశినాయన స్వామి జన్మదినాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. పూజారులు వేద మంత్రోచ్ఛారణలతో స్వామివారికి అభిషేకాలు చేయగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం మధ్యాహ్నం నుంచి భక్తులను ఆకట్టుకునేలా కోలాట ప్రదర్శనలు, చెక్కభజనలు నిర్వహించారు. స్థానిక కళాకారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకోగా, భక్తులు ఆనందోత్సాహాలతో కార్యక్రమాలను తిలకించారు. అలాగే ఉదయం నుంచే భక్తుల కోసం విస్తృతంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు, దాతలు సహకారంతో వందలాది మందికి భోజనం అందించగా, ఈ సేవా కార్యక్రమం అందరి ప్రశంసలను పొందింది. లింగాల మండలం చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు పొందారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, యువత స్వచ్ఛందంగా పాల్గొని వేడుకలు విజయవంతంగా నిర్వహించారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

### - టిడిపి మైనార్టీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్



వేంపల్లె మేజర్ న్యూస్: దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు టిడిపి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహోన్నతమైన వ్యక్తి దివంగత ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ఏపి సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి ఆధ్వర్యంలో సంక్షేమ, అభివృద్ధి మరింత ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి టిడిపి కుటుంబ సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపి రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, నాయకులు శివకృష్ణారెడ్డి, రజనీకాంత్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, పివి రమణ, ఎద్దుల కొండ్రాయుడు, కృష్ణారెడ్డి, తక్కెల షరీఫ్, డా.కరిముల్లా, పాపిరెడ్డి, బక్షు, వేణుగోపాల్ రెడ్డి, రమణ పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**టిడిపి మహిళా నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ**



సిద్ధవటం మేజర్ న్యూస్ : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, టిడిపి మహిళా నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ అన్నారు.సిద్ధవటం మండలంలోని ఉప్పరపల్లె గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ఉత్సాహంగా ముగిశాయి.ఈ సందర్భంగా విజేతలకు వారు బహుమతులు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ..గ్రామ యువత క్రీడల్లో పాల్గొనడం ఆనందకరమని, ఇలాంటి క్రీడా పోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడారంగంలో రాణించే యువతకు పూర్తి సహకారం అందిస్తామని వారు తెలిపారు.

# దళితుల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



రామాపురం మేజర్ న్యూస్ : ఇటీవల పల్నాడు లో జరిగిన హత్యను శవ రాజకీయాలకు వైసిపి వారు వాడుకోవడం శోచనీయమం అని రాజంపేట పార్లమెంటరీ టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి వెంకటరమణ, రామాపురం మండలం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పోశాల దర్బార్, మల్లికార్జున లు అన్నారు. ఆదివారం మండలం కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ దళితులకు రక్షణ కరువైందని, రాష్ట్రంలో దళితులపై దాడులు జరుగుతున్నాయని , పల్నాడు ఘటన ఉద్దేశించి జిల్లాలోని వైసిపి నాయకులు మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందని పల్నాడు జిల్లా గురజాల మండలం పిన్నెల్లిలో జరిగిన సాల్మన్ రాజు హత్య ఘటన కేవలం ఒకే సామాజిక వర్గం మాదిగ కులానికి చెందినవారు. వారు వ్యక్తిగత కక్షలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకొని సాల్మన్ రాజు దురదృష్టపు శాత్తు మరణించగా దాన్ని రాజకీయ స్వలాభం కోసం శవ రాజకీయాలు చేయడం దారుణం. ఒకే సామాజిక వర్గానికి సంబంధించిన వారు గొడవపడితే దళితులకు రక్షణ కరువని ఒక కులాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం వైసిపి వారికి తగుదన్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్

**మండల కన్వీనర్ పాలగిరి సిద్ధప్ప**



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండల కేంద్రంలోని మూడు రోడ్లు కూడలిలో స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) చిత్రపటానికి టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్ధప్ప మరియు టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ వాళ్ళగిరి సిద్ధప్ప మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా అనేక విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టి, వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నేటికీ ప్రజలకు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, మంత్రి లోకేష్ బాబు కి ఆయన అభినందనలు తెలిపారు.

పార్టీ స్థాపించిన అనతికాలంలోనే అధికారంలోకి వచ్చి, రాష్ట్ర ప్రజల సేవే పరమావధిగా అహర్నిశలు శ్రమించిన గొప్ప నేతగా ఎన్టీఆర్‌ను అయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో రవి, తంబళ్ల శివన్న, సోము, జహీర్, రాము, శ్రీనివాసులు, వెంకటస్వామి, రఫీ, జెసిబి సుధాకర్, భాస్కర్ నాయుడు, నరసింహులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ మాజీ సీఎం ఎన్టీఆర్

**- వర్ధంతి వేళ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశంసలు - హాజరైన టిడిపి సీనియర్ నేత ఆర్.జె.వెంకటేష్**



మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.ఆదివారం స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతిని మదనపల్లి దిగువ కమ్మపల్లి, నిమ్మనపల్లెలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు షాజహాన్ బాషా హాజరు కాగా టిడిపి సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీ రామారావు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో ముందు వరుసలో ఉంటారని,పేద ప్రజల పక్షపాతి అని బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.అనంతరం రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందు మదరాశీలుగా పిలవబడే ఆంధ్రుల కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించి ఆత్మగౌరవం పేరుతో తెలుగు నేలలో నలుదిశల పర్యటించి పార్టీని స్థాపించిన కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత ఒక్క రామారావుకి దక్కుతుందన్నారు.స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఆయన తనయుడు మంత్రి నారా లోకేష్ బాబు ప్రజారంజక పాలన అందిస్తున్నారని,ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,నవీన్ చౌదరి,నాదెళ్ల రమేష్,గంగా బోర్ వెల్స్ పురుషోత్తం,అన్వర్ బాషా,ఎస్ఎం రఫీ,నిమ్మనపల్లి మండల అధ్యక్షుడు రాజన్న రెడ్డెప్పరెడ్డి,మద్దూరి శ్రీపతి,రత్నమయ్య,మల్లికార్జున,కోట రమణ,రఫీ,లక్ష్మన్న,జయరామ్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి...



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమం టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ ఘాట్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ నాయకత్వాలు వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు,పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర, యువనేత నాగార్జున, క్లస్టర్ ఇంచార్జిలు బేరి శ్రీనివాసులు, కాల నారాయణ, రాజంపేట టిడిపి రైతు నాయకుడు ముద్దలదొడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నాయకుడు ఉత్తమరెడ్డి, నిజాముద్దీన్, కేశవరెడ్డి,తరుగు శివారెడ్డి, జయరాం రెడ్డి,సీనియర్ బిసి నాయకులు కృష్ణమూర్తి,శివరాం, హరికృష్ణ, శేఖర్ రెడ్డి, పురుషోత్తం,ఆనంద్,సోమశేఖర్,రాజంపేట టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సోమశేఖర్, వీరాంజనేయులు, మాజీ జెడ్పిటిసి రామచంద్ర,గ్రామ కమిటీ అధ్యక్షులు శివకృష్ణ, సురేంద్ర, మదనమోహన్, బావ జాన్, వెంకటరమణ, అశోక్, సుధాకర్, చెరువు సంఘం అధ్యక్షులు ఆదిరెడ్డి, కోటకొండ చిన్నరెడ్డప్ప, రామలింగారెడ్డి,మదనమోహన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ శంకర, సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ మణి, రామాంజులు, శ్రీనివాసులు,వెంకటరమణ ,పెద్ద వీరభద్ర, ఐసుల కృష్ణ,అల్లావుద్దీన్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు పటాన్ జాకీర్ హుస్సేన్‌ను సన్మానించిన పాత్రికేయులు



కలకడ మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యునిగా పీలేరుకు చెందిన సీనియర్ పాత్రికేయులు పటాన్ జాకీర్ హుస్సేన్ ఎన్నికైన సందర్భంగా పీలేరుకు చెందిన పాత్రికేయులందరూ ఆదివారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పాత్రికేయులు అందరూ మాట్లాడుతూ, ఇంతవరకు పీలేరు నియోజకవర్గానికి చెందిన ఏ వ్యక్తి కానీ అక్రిడేషన్ కమిటీ మెంబర్గా ఎన్నిక కాలేదని జిల్లా అధికారులు జాకీర్ హుస్సేన్ ఎంపిక చేయడం హర్షనీయమని పాత్రికేయులు తెలిపారు.

# ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకున్న పోలీసులు....?

**మేము అధికార పార్టీ నా... ప్రతిపక్షమా...?**

**సందిగ్ధంలో టీడీపీ నాయకులు**



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు టిడిపి నాయకులు శ్రీకారం చుట్టారు. ఇందుకు సంబంధించి విగ్రహం ఏర్పాటుకు దిమ్మె సైతం నిర్మించారు. ఆదివారం ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతులు లేవని పోలీసులు టిడిపి నాయకులకు సమాచారం అందించారు. ఈ విషయమై మండలంలోని టిడిపి నాయకులు పోలీస్ స్టేషన్ కు తరలి వెళ్లి విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని ఎస్సై అనిల్ కుమార్ ను కోరారు. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు గ్రామపంచాయతీ, రెవిన్యూ, ఆర్ అండ్ బి అధికారుల అనుమతి పత్రాలు ఉండాలని ఎస్సై అనిల్ కుమార్ నాయకులకు సూచించారు. టిడిపి నాయకులు తమకు విగ్రహం ఏర్పాటుకు అధికారులు అనుమతులు ఇచ్చారని తమ వాదనలు వినిపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని సంతోషంగా నిర్మాణ పనులు ముమ్మరం చేయగా నిర్మాణానికి అడ్డంకులు ఏర్పడడంతో టిడిపి నాయకులు సందిగ్ధంలో పడ్డారు. తంబళ్లపల్లె నియోజకవర్గం ఇప్పటికే నాయకత్వ లోపంతో తమ పనులు జరగలేదని పలుమార్లు పార్టీ పెద్దలకు చెప్పుకోవడం పరిపాటిగా మారింది. అయితే అధికారంలో ఉండి కూడా సాక్షాత్తు టిడిపి వ్యవస్థాపకుని విగ్రహం ఏర్పాటు చేయడానికి ఇన్ని అడ్డంకులా అని టిడిపి నాయకులు, కార్యకర్తలు వాపోతున్నారు.

# చిత్త రాజశేఖర్ రెడ్డి కి జర్నలిస్టుల సన్మానం



కలసపాడు మేజర్ న్యూస్ మండలంలోని కలసపాడు గ్రామానికి చెందిన సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి కి ఆదివారం జర్నలిస్టులు సన్మానం చేశారు ఈనెల 12 ,13 న జర్నలిస్టుల తాలూకాస్థాయి క్రికెట్ పోటీలు పోరుమామిళ్లలో నిర్వహించారు క్రికెట్ సంబరాలకు తన వంతు సహాయంగా ఉచితంగాఫంక్షన్ హాలు అందించారు ఈ సందర్భంగా ఆదివారం జర్నలిస్టులు, అంకయ్య, నాగేంద్రారెడ్డి, షరీఫ్ నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి లు శాలువా మెమెంటులతో సత్కరించారు

# చిరస్మరణీయుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిరస్మరణీయుడని నియోజకవర్గ శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. ఆదివారం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా స్థానిక పొట్టిపాడు రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సినిమా, రాజకీయ రంగాల్లో చెరగని ముద్ర వేసిన మహానటుడు, దార్శనికుడు, రాజకీయ నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన తన నటనతో, రాజకీయాలతో, సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన నాయకుడని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు , మాజీ పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, కౌన్సిలర్లు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కారణజన్ముడు, యుగపురుషుడు

### చిత్రపటానికి డా.ఎన్.తులసిరెడ్డి ఘన నివాళులు



వేంపల్లె మేజర్‌న్యూస్: దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కారణ జన్ముడని, యుగపురుషుడు అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ తెలుగు చలన చిత్ర వినీల ఆకాశం, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ ఒక ధ్రువతారని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. అలాగే తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులు ఎన్టీఆర్ మానస పుత్రిక లని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమర్, ఉత్తన్న, రమణ, నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఘన నివాళి



అట్లూరు, మేజర్‌న్యూస్: తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహానాయకుడు, యుగ పురుషుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ లోని నందమూరి తారక రామారావు విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జోహార్ అన్న ఎన్టీఆర్ అంటూ సినిమా ఇండస్ట్రీలో కథానాయకుడిగా పాత్రలను పోషించి తెలుగు ప్రజల గుండెల్లో చోటు సంపాదించి అగ్రస్థానానికి చేరుకుని పౌరాణికం పాత్రలలో నటింపజేసి రాముడు, కృష్ణుడు పాత్రల్లో జీవించేశారని కొనియాడారు ఇవాల్టికి కూడా మనం అన్న ఎన్టీఆర్ ను చూస్తే దేవుణ్ణి చూసినట్టే ఉంటుందన్నారు పేదల కష్టాలను చూసి వారి బాధలను తీర్చి వారికి అండగా నిలబడేందుకై రాజకీయ కురుక్షేత్రంలో అడుగుపెట్టి తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే ముఖ్యమంత్రిగా సీఎం పీఠాన్ని అధిష్టించిన చరిత్ర దేశంలో ఎవరికి దక్కలేదన్నారు ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం , పెన్షన్లు, పక్కా గృహాలు, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన వాటా , పాలనలో మార్పు తీసుకొచ్చారని అన్న ఎన్టీఆర్ భౌతికంగా దూరమైనా ప్రజల గుండెల్లో సజీవంగా ఎప్పటికీ ఉంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదల సేవలోనే ప్రభుత్వం

### మహనీయుడు ఎన్.టి.ఆర్ కు ఘన నివాళులు అర్పించిన ముక్కారూపానంద రెడ్డి,ఎమ్మెల్యే అరవ శ్రీధర్



పుల్లంపేట, మేజర్‌న్యూస్: ఆంధ్రుల ఆశాజ్యోతి, నటసార్వభౌముడు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువుకట్ట, టి.కమ్మపల్లి క్రాస్ రోడ్డు వద్ద నున్న ఎన్.టి. రామారావు విగ్రహమునకు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,కుడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి,మరియు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ ఆరవ శ్రీధర్, టిడిపి యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి తో కలిసి మహనీయునికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం 9 నెలలులో తెలుగుదేశం పార్టీని స్థాపించి కాంగ్రెస్ పార్టీని చిత్తు,చిత్తుగా ఓడించి ఘన విజయం సాధించి ఢిల్లీ పెద్దలను దడదడలాడించిన మహనీయుడు కూడు, గూడు, గుడ్డ నినాదంతో పేదల పాలిట పెన్నిధిగా అవతరించి వృద్ధులకు వృద్ధ్యాపించిన్, పేదలకు పెంకుటిల్లులు, రైతన్నలకు ఉచిత విద్యుత్తు, రైతన్నలు ఎన్నో ఏళ్లగా బ్యాంకుబకాయిలు చెల్లించలేక అష్ట కష్టాలు పడుతున్న సమయంలో అవతార పురుషుడిగా వచ్చి రుణమాఫీ చేసి రైతుల పాలిట పెన్నిధిగా నిలచి తెలుగు వాడి సత్తాను మన దేశమునకే గాక యావత్ ప్రపంచానికే తెలియజేసిన మహానుభావుడిని మనం ఎప్పుడు మరువకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, జనరల్ సెక్రెటరీ పోలి జగదీశ్వర్ రెడ్డి,క్లస్టర్‌ఇంచార్జ్ ముద్దా సుభాష్ రెడ్డి,చుండుఈశ్వర నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రయ్య నాయుడు,వైస్ చైర్మన్ చిన్నం శివయ్య, పోలూరు కృష్ణమ నాయుడు, లింగుట్ల వెంకటరమణ నాయుడు, కేసినేని నారాయణ నాయుడు, వెంకటసుబ్బయ్య యాదవ్ భీమిశెట్టి నారాయణ,సెక్రటరీలు జీ.కే సుబ్బారెడ్డి,పెద్దినారాయణ,సుధాకర్ రెడ్డి,ఆదినారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, రెడ్డయ్య రెడ్డి,పోలుప్రేమ కుమార్,కాపెర్ల వెంకటనారాయణ నాయుడు, పట్టాభిరామానాయుడు, శంకరయ్య నాయుడు సుబ్బారాయుడునాయుడు, వెంకటాద్రి నాయుడు,ఓలేటి వెంకట్, కర్నూతల మణి,ఎస్.సి సెల్ నాయకులు కొండంపల్లి మల్లి,శివ,గోపదాల శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘంలో జిల్లా కిలక పదవులు

### ప్రధాన కార్యదర్శిగా రవికుమార్ - జిల్లా కోఆర్డినేటర్‌లుగా సుభాష్, సుబ్బారావు







రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
చలపాటి రవికుమార్

జిల్లా కోఆర్డినేటర్లు
చీదెళ్ళ సుబ్బారావు, కొండపల్లి సుభాష్ కుమార్

బద్వేల్ మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం కార్యవర్గంలో కడప జిల్లా బద్వేల్ పట్టణానికి చెందిన జర్నలిస్టులకు కీలక పదవులు వరించాయి. సూర్య నేటి దిన పత్రిక బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జి చలపాటి రవికుమార్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అదేవిధంగా కడప జిల్లా కోఆర్డినేటర్లుగా స్వతంత్ర ఛానల్లో విధులు నిర్వహిస్తున్న కొండపల్లి సుభాష్ కుమార్, టెన్ టీవీ రిపోర్టర్ చీదెళ్ళ సుబ్బారావు రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం సభ్యుల సమావేశంలో సభ్యులు ఏకగ్రీవ ఆమోదంతో రాష్ట్ర అధ్యక్షులు కలం కౌంటర్ ఎడిటర్ చిట్టా రవికుమార్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయిలో కీలక పదవిలో బద్వేల్ పట్టణానికి చెందిన జర్నలిస్టులను నియమించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఏర్పాటు ముఖ్య ఉద్దేశం జర్నలిస్టు వృత్తిలో కొనసాగే ఆర్యవైశ్య నిరుపేదలైన జర్నలిస్టులను గుర్తించి వారూ ఆర్థిక పరమైన ఇబ్బందులు గురవుతున్నట్లు మా సంఘం దిష్టి తెచ్చిన యెడల వారిని సంఘం తరపున చేదోడువాదోడుగా వారి సమస్యలను పరిష్కరించేందుకు తోడ్పడుతుందిన్నారు. అంతేకాకుండా జర్నలిస్ట్ మిత్రుల వారి పిల్లలు విద్యాపరంగా ఆర్థిక సంవత్సరం ఏవైనా తలెత్తితే సంఘం తరపున అయినా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ సంఘం ఆర్యవైశ్యుల జర్నలిస్టుల సంక్షేమం కోసమే ఏర్పాటు చేశామని పార్టీల కతీతంగా ముందుకు వెళ్లడమే ఈ సంఘం ప్రాధాన్యతస్తుందని ఆయన తెలిపారు. ఆర్యవైశ్య జర్నలిస్ట్ ల సంక్షేమ కోసం రాష్ట్రస్థాయిలో కార్యవర్గం ఏర్పాటు చేశామని అందులో భాగంగా రాష్ట్ర కార్యవర్గంలోకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కడప జిల్లా బద్వేలు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ చలపాటి రవికుమార్ ను కడప జిల్లా కోఆర్డినేటర్గా స్వతంత్ర జర్నలిస్ట్ కొండపల్లి సుభాష్ కుమార్ కడప జిల్లా అదనపు కోఆర్డినేటర్‌గా 10టీవీ జర్నలిస్ట్ చీదెళ్ల సుబ్బారావు నియమించామన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంక్షేమ సంఘం సంఘంలో రాష్ట్రంలో కీలక పదవులలో నియమించినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్, కడప జిల్లా కోఆర్డినేటర్లు కొండపల్లి సుభాష్ కుమార్, చీదేళ్ల సుబ్బారావు రాష్ట్ర అధ్యక్షుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా పరిధిలో ఆర్యవైశ్యుల జర్నలిస్టుల సంక్షేమ సంఘం కోసం మా వంతు బాధ్యతగా సంఘం కీర్తి ప్రతిష్టలు పెరిగేందుకు కృషి చేస్తామని అదేవిధంగా రామన్న రోజులు జిల్లాలలో పర్యటించి తోటి జర్నలిస్ట్ మిత్రులను కలిసి ఆర్యవైశ్య సంక్షేమ సంఘం నిర్వహించబోయే కార్యక్రమాలను విధివిధానాలను వివరించి జిల్లా స్థాయిలో పేతం చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# వల్లూరులో 20న శ్రీ వాసవి ఆత్మార్పణ మహోత్సవం

### శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

### హోమగుండ ప్రవేశంతో ఘనంగా వాసవి దేవి మహోత్సవం..

వల్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఈ నెల 20వ తేదీ మంగళవారం శ్రీ వాసవి దేవి ఆత్మార్పణ మహోత్సవంను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహకులు తెలిపారు, మాఘ శుద్ధ విదియ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం 6 గంటలకు అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహిస్తారని పేర్కొన్నారు, అనంతరం ఉదయం 8 గంటలకు ప్రత్యేకంగా లక్షార్చన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు, ఈ మహోత్సవంలో ప్రధాన ఘట్టంగా ఉదయం 10.30 గంటలకు అమ్మవారి హోమగుండ ప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వివరించారు, శ్రీ వాసవి దేవి ఆత్మార్పణ మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించడంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు, ఈ మహోత్సవానికి అందరూ ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు..



## మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇమ్రాన్ కుట్టగోలకి డాక్టరేట్



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న ఇమ్రాన్ కుట్టగోల కర్ణాటక రాష్ట్రములోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,సూరత్కల్ వారు డాక్టరేట్ పట్టాను అందచేసినట్టు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కర్ణాటక నందు సివిల్ ఇంజనీరింగ్ విభాగము నుండి పిహెచ్‌డి డిగ్రీ పొందినట్లు,అక్కడే పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రశాంత్ ఎమ్.ఎచ్ పర్యవేక్షణలో మెకానికల్ అండ్ ఫ్రాక్చర్ స్టడీస్ ఆఫ్ లైట్ వెయిట్ ఆల్కలీ అక్టీవేటెడ్ స్లాగ్ ఫ్లై యాష్ కాంక్రెట్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ పట్టాను అందజేసినట్లు ఆయన అన్నారు.ఇమ్రాన్ కుట్టగోలను యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,విభాగాధిపతి డాక్టర్ విజయ కుమార్ నటేశన్,అధ్యాపకులు మరియు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## గ్రామస్థాయి నుండి జనసేనను బలోపేతం చేద్దాం

**- రాయలసీమ కో- కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేద్దామని రాయలసీమ కో – కన్వీనర్ గంగారపు రాందాస్ పిలుపునిచ్చారు.ఆదివారం పట్టణంలోని కమ్మవీధిలో గల జనసేన పార్టీ కార్యాలయంలో రామసముద్రం మండల జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ జంగాల శివరాం రాయల్ మాట్లాడుతూ త్వరలో రామసముద్రం మండలంలో గంగారపు రాందాస్ చౌదరి అధ్యక్షతన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఇందులో స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రధానంగా చర్చించడం జరుగుతుందన్నారు.అలాగే పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు కల్పించేందుకు ఈ సమావేశం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.అంతేకాకుండా పార్టీ నాయకులు,కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ సనావుల్లా,గజ్జల రెడ్డప్ప,మదనపల్లె రూరల్ మండలం అధ్యక్షులు రోనూరు బాబు,ఏఎంసీ డైరెక్టర్ గడ్డం లక్ష్మీపతి ఉపాధ్యక్షులు చాకలి విశ్వనాథ్,క్రాంతి బంగారం,కళ్యాణ్,అశోక్,వినోద్,సికిందర్,జయరాజ్,బాబు స్వామి,బాబు,రాము,మంజునాథ్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి

**తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**



**రాజంపేట,మేజర్ న్యూస్;** ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలా తన వంతు కృషి చేస్తానని చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. ఆదివారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు నూతన ఆలయ చైర్మన్ తలిశెట్టి రమేష్ మరియు కమిటీ సభ్యులు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి,భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి నూతన ఆలయ పాలకవర్గం కృషి చేయాలని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అంతకుముందు నూతన ఆలయ చైర్మన్ తలిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు చమర్తి జగన్ మోహన్ రాజు ని ఘనంగా సత్కరించి చమర్తికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆశకి అడుగు : చదువే నిజమైన బలం

**రాజకీయ ఉచ్చు దూరం - తల్లిదండ్రుల ఆశే ఇంధనం- నైపుణ్యమే కొత్త దిశ**



వీరబల్లి మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా అన్నమయ్య జిల్లాలో చదువు పూర్తి చేసుకున్నా ఉద్యోగం దొరకక నిరాశలో మగ్గుతున్న నిరుద్యోగ యువత సంఖ్య పెరుగుతోంది. ఒకవైపు ఉన్నత చదువులు పూర్తి చేసుకుని కలలతో ముందడుగు వేసిన యువత, మరోవైపు ఉద్యోగ అవకాశాలు లేక జీవనాన్ని గొడవల్లో, వ్యసనాల్లో, తాత్కాలిక సుఖాలలో వృథా చేసుకుంటున్న వాస్తవం మన కళ్లముందే నిలుస్తోంది. ఈ పరిస్థితి కేవలం వ్యక్తిగత స్థాయిలోనే కాక, సమాజం మొత్తానికీ చేటు కలిగించేలా ఉంది. తల్లిదండ్రులు అహర్నిశలు కష్టపడి చదివించి, మీ భవిష్యత్తు కోసం తపనపడతారు. వారి ఆశలే మీకు ఇంధనం. కానీ ఆ ఆశలను విస్మరించి, గొడవలకు, జూదానికి, మద్యం వ్యసనాలకు బానిస కావడం అనేది జీవితాన్ని గాడి తప్పిస్తుంది. అలాగే రాజకీయ నాయకులు చేసే తాత్కాలిక మాయమాటలకు లొంగి కేసుల్లో ఇరుక్కోవడం, రేపటి రోజును చీకటిలో నెట్టేస్తుంది. ఈ జాగ్రత్తను అర్థం చేసుకుని యువత తన దారిని సరిచేసుకోవాలి.ప్రతి రోజు ఒక చిన్న లక్ష్యం పెట్టుకుని ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా క్రమంగా కృషి చేయాలి. నైపుణ్య శిక్షణలో పాల్గొనాలి. చిన్న పనులనైనా పట్టుదలతో మొదలుపెట్టాలి. స్థానికంగా అందుబాటులో ఉన్న శిక్షణా కేంద్రాలు, ఉద్యోగ మార్గదర్శక కార్యక్రమాలను వినియోగించుకోవాలి. చదువుతో వచ్చిన పరిజ్ఞానం కేవలం పుస్తకాల్లో కాదు అది ఆలోచనా విధానంలో, సమస్యలు పరిష్కరించే సామర్థ్యంలో, జీవితం నిర్మించే శక్తిలో ప్రతిబింబించాలి. ప్రభుత్వం కూడా నిరుద్యోగ యువత సమస్యలను నిర్లక్ష్యంచేయకుండా ఉపాధి అవకాశాలు సృష్టించే పనిలో నిబద్ధత చూపాలి. శిక్షణా కేంద్రాలు, ఉద్యోగ మేళాలు, కొత్త పరిశ్రమలు ఏర్పాటులో దృష్టి పెట్టాలి. కానీ ఆ ప్రయత్నాలు ఇంకా మందగిస్తుండటం వల్ల యువతలో అసహనం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి యువకుడు తాను ఆగిపోకుండా, తన శక్తిని సరైన దిశలో మలచుకోవడం అత్యవసరం. కుటుంబం ఎదురు చూస్తున్న సంతోషం, తల్లిదండ్రుల కన్నీళ్ల వెనుక దాగిన ఆరాటం ఇవే మీకు గుర్తుండాలి. చదువుకున్న మీరు భవిష్యత్తును నిలబెట్టుకోలేకపోతే అది కేవలం మీకే కాదు, మీ కుటుంబానికి, మీ గ్రామానికి, ఈ సమాజానికే నష్టం. కాబట్టి మీకు ఉన్న సమయాన్ని వృథా చేయకుండా, ఆశలతో ముందుకు సాగాలి.చివరి పిలుపు: ఈ రోజే నిర్ణయం తీసుకోండి అస్థిరతకు వీడ్కోలు చెప్పి, ఆశకి అడుగు వేయండి. చదువుతో, కష్టపడి సాధించిన నైపుణ్యంతో మీ భవిష్యత్తును బంగారు పటముగా తీర్చిదిద్దండి. తల్లిదండ్రుల ఆశలను నిజం చేసి చూపండి. మీ జీవితాన్ని మీ చేతులతోనే వెలిగించండి.

## ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలిగినప్పుడే సమాజాభివృద్ధి




**కడప, మేజర్‌న్యూస్ :** ఈరోజు కడప పట్టణంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో ఉదయం 8 గంటలకు మానవతా సంస్థ ఆధ్వర్యంలో నెలవారి సమావేశం ప్రొఫెసర్ జి సాంబశివారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. వారు మాట్లాడుతూ విలువలు కలిగిన వ్యక్తుల సముదాయమే మానవతా అని కుల మతాలకు రాజకీయాలకి అతీతంగా సేవలందించడం జరుగుతున్నదని తెలియజేశారు. వ్యవస్థాపకులు ఎన్. రామచంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ సమాజంలో ఈనాడు విలువలు తరిగిపోతున్నాయని వాటిని ఉద్ధరించే దానికి మానవతా సమస్త ప్రయత్నం చేస్తున్నదని, దుఃఖ సమయంలో ఉన్న వ్యక్తి యొక్క 10 కన్నీటి బొట్లలో ఒక బొట్టు నైనా తుడవడమే మానవతా ధ్యేయమని ఉటంకించారు. భారతదేశ సంస్కృతి చాలా గొప్పదని, స్త్రీకి అత్యంత గౌరవం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా ఎం వెంకటరత్నం, బ్రాంచ్ మేనేజర్ ఎస్బిఐ గారు విచ్చేసి వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మానవతా చేస్తున్న సేవలు చాలా గొప్పవని కొనియాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలిగినప్పుడే సమాజాభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. మరొక విశిష్టత విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఈనాడు ఈర్ష , ద్వేషాలు ప్రబలుతున్నాయని సాటి మానవుని శత్రువుగా పరిగణించడం జరుగుతున్నదని, అవి రూపుమాపినప్పుడే శాంతి సమాజం ఏర్పడుతుందని తెలియజేశారు. డాక్టర్ అవటాల రామాంజుల రెడ్డి, డైరెక్టర్ రాటాల గోపి, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం, ప్రజా సంబంధాల కమిటీ చైర్మన్ పప్పన బోయిన సుబ్బరాయుడు, డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్లు లేవాకు రఘునాథరెడ్డి, ఏవి సుబ్బయ్య, కళాశాల కరస్పాండెంట్ బైరెడ్డి రామకృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బివి సుబ్బరాయుడు, డాక్టర్ సి సుబ్బారెడ్డి యోగి వేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ రఘునాథ్ రెడ్డి, విష్ణు శివ మోహన్ రెడ్డి తదితర మానవతా కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఎం వెంకటరత్నం స్టేట్ బ్యాంక్ మేనేజర్ అల్పాహారాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. వారికి వారి కుటుంబ సభ్యులకు దేవుని ఆశీస్సులు కలగాలని మానవతా సంస్థ కోరుకుంటున్నది. సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరికి మానవతా సమస్త ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయుచున్నది. ఈ నెల సమావేశంలో 215 మంది పాల్గొనడం నిజంగా హర్షించదగ్గ విషయం. భవిష్యత్తులో కూడా ఇలాగనే మీ సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నాము. ఎం శివారెడ్డి వందన సమర్పణంతో సమావేశం ముగియడం జరిగినది.



## మరణం లేని మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్

**టిడిపి మండల అధ్యక్షులు మూగిరెడ్డప్ప**



**చిన్న మండేం మేజర్‌నూస్ :** మరణం లేని మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు టిడిపి మండల అధ్యక్షులు ముగిరెడ్డప్ప. అన్నమయ్య జిల్లా చిన్నమండ మండలంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ముగి రెడ్డప్ప నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తెలుగు ప్రజలకు ఆయన పూజించిన పథకాలను చేసిన అభివృద్ధిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళలకు ఆస్తుల్లో సమాన వాటా తదితర సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు.నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని పేదలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనం నవరసాలకు అలంకారమని చెప్పారు. నందమూరి తారక రామారావు అంటే ఒక వర్సిటీ అని జాతికి మార్గదర్శమని పేర్కొన్నారు. అటువంటి వారికి మరణం ఉండబోదన్నారు.తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని స్థాపించారని నందమూరి రామకృష్ణ వివరించారు. 9 నెలల్లోనే తెలుగు ప్రజలు ఎన్టీఆర్‌ను సీఎం చేశారని గుర్తుచేశారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని నందమూరి తారక రామారావు చాటారని చెప్పారు.నాయకుడిగా, ముఖ్యమంత్రిగా ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో చిన్నమండెం మండలం లోని టీడీపీ నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుజాతి వెలుగు ఎన్టీఆర్



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: కారణజన్ముడు, యుగపురుషుడు, చలనచిత్ర సామ్రాజ్యాన్ని ఏకఛత్రాధిపత్యంగా ఏలి, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెనుసంచలనం సృష్టించి ఎందరికో రాజకీయ భిక్ష పెట్టిన మహనీయుడు, మనందరి ఆరాధ్యదైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం పట్టణ నందమూరి యువ సేవా సమితి ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నందమూరి యువసేవాసమితి ప్రధాన కార్యదర్శి తుపాకుల రసూల్ చేతుల మీదుగా స్థానిక ప్రభుత్వ ఆఅబశ్రీశ్రీసుపఅబశ్రీశ్రీత్రిలోఅబశ్రీశ్రీని పసిపిల్లలకు చలికోట్లు (ఉన్ని దుస్తులు) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.గుర్రప్పయాదవ్, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు గంగుల కృష్ణచైతన్యరెడ్డి, అఖండ నాగభూషణం, ఎస్.సురేష్ కుమార్, గిత్త గురుప్రసాద్, సీనియర్ నందమూరి అభిమానులు తోట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు కల్పించిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ దే

## మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిజర్వేషన్లు కల్పించిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ దే అని ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మహానేత, స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా మండలంలోని గోపవరం పంచాయతీ లింగారెడ్డి నగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పాలనలో ఎన్నో సంస్కరణలు తెచ్చి, ప్రజల హృదయాలలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కామిశెట్టి సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ అల్లాబకాష్, మార్తల గురివిరెడ్డి, ఆవుల రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమణ,ఆవుల దస్తగిరి, జిల్లెల్ల వెంకటేష్, టంగుటూరు మౌలాలి, జిల్లెల్ల శివ, బాసిరెడ్డి మధు, బాసిరెడ్డి బాలిరెడ్డి, మేస్త్రి మల్లారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, రైతు నాయకుడు ఈదుల జగన్మోహన్ రెడ్డి (కొట్టాల గ్రామం), గోపాల్ యాదవ్, దేసిరెడ్డి గురివిరెడ్డి, మేస్త్రి బాషా, గంగుల భాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవులసేవయే మాధవునిసేవ : తులసి రెడ్డి



చాపాడు మేజర్‌న్యూస్: మానవులసేవయే మాధవునిసేవ, పరుల సేవచే పరమాత్ముని సేవ అని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.అన్నారు. ఆదివారం కడప జిల్లా చాపాడు మండలం పల్లవోలు గ్రామ సమీపంలో ఉన్న భగవాన్ శ్రీ శ్రీ శ్రీ కాశినాయన వృద్ధాశ్రమాన్ని తులసి రెడ్డి సందర్శించారు. గత కొన్ని సంవత్సరాలుగా కటారీ వెంకటయ్య దంపతులు ప్రభుత్వ సహకారం లేకుండా ఈ వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. గత కొంతకాలం కిందట కటారి లక్ష్మమ్మ స్వర్గస్తులయ్యారు. వెంకటయ్య వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. ప్రతి ఆదివారం ఆశ్రమంలో రామాయణం, మహాభారతం, మహా భాగవతం చదవడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆదివారం తులసి రెడ్డి వృద్ధాశ్రమాన్ని సందర్శించి ఆధ్యాత్మిక విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్తలు, భాగవతులు శ్రీయుతులు యాగంటి బాలకృష్ణారెడ్డి, యాగంటి ద్వారకనాథరెడ్డి, పుట్టం అశోక్ కుమార్ రెడ్డి, జయరాం రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్ గోపాలకృష్ణయ్య, కవులు గంగరాజు, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వశాంతి దినం-- బ్రహ్మకుమారీల స్ఫూర్తి ప్రదాత పితాశ్రీ బ్రహ్మ బాబా

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయపు వ్యవస్థాపకుడు పితాశ్రీ బ్రహ్మ బాబా 57వ పుణ్య స్మృతి దినం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న అన్ని ఓం శాంతి సేవాకేంద్రాలలో జనవరి 18వ తేదిని విశ్వశాంతి దినంగా జరుపుకుంటున్నట్లు ఓం శాంతి భవన్ నిర్వాహకురాలు బ్రహ్మకుమారి శాంతా తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక విజయనగరం వీధిలోని ఓంశాంతి భవనంలో మహిళలు శ్వేత వస్త్ర ధారులై బ్రహ్మముహూర్తసమయంలో విశ్వశాంతి కై ప్రత్యేక యోగ దాన కార్యక్రమం నిర్వహించి, బ్రహ్మ బాబా స్మృతి చిహ్నం అయిన శాంతి స్థూపానికి బ్రహ్మకుమారీలు పుష్పాలతో, జ్యోతులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి శాంత మాట్లాడుతూ లక్షలాది మంది బ్రహ్మకుమారీలకు స్ఫూర్తిదాత పితాశ్రీ బ్రహ్మ బాబా అని, గృహస్థ ధర్మానికి చెందిన ప్రాచీన రాజయోగ విధానాన్ని విశ్వవ్యాపకం చేసెందుకు అహర్నిషలు శ్రమించి, విశ్వ మానవ కళ్యాణం కోసం విశేషమైన కృషి చేసిన వారిలో పితాశ్రీ బ్రహ్మ బాబా ఒకరని తెలిపారు. స్వపరివర్తనతోనే విశ్వ పరివర్తన సాధ్యం అని బ్రహ్మ బాబా తెలిపిన బోధనలు, అనుకరణలు, రాజయోగ విధానాలు యువకులను, మహిళలను ఎంతగానో చైతన్యం పరుస్తూ వారి శ్రేష్ట జీవన విధానానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. పితాశ్రీ బ్రహ్మ బాబా అసలు పేరు దాదా లేఖ్ రాజ్ అని,1876 డిసెంబర్ 15 న అప్పటి ఉమ్మడి భారతదేశమైన సింధు హైదరాబాదులో జన్మించి, తన 60వ యేట సదాచారం, సద్భావన, సత్యాంగత్యం, దివ్య గుణ ధారణతో



1936లో 300 మంది జిజ్ఞాసువులతో ఓం మండలి పేరుతో నెలకొల్పారని, దేశ విభజన తరువాత 1951లో సంస్థ ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెంది రాజస్థాన్ లోని మౌంట్ ఆబుకి స్థానాంతరం గావించబడిందన్నారు. మానవ హితమే మతంగా మలుచుకుని జ్ఞాన, యోగ, ధారణ, సేవలతోలి కర్మాతీత స్థితిని చేరుకుని 1969 జనవరి 18న దేహాన్ని త్యజించి అవ్యక్త వ్యాప్తిగా బ్రహ్మ బాబా అయ్యారన్నారు. కార్యక్రమంలో జీవనాజ్యోతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు గురుదేవ్ రామిరెడ్డి, ఐసీఎల్ రిటైర్డ్ మేనేజర్ బాస్కరరెడ్డి, బి.కె. శాంత, సౌజన్యాలు శాంతిస్తూపానికి పుష్పాంజలి సమర్పించారు.

# సూపర్ సిక్స్‌లో అమలు కాని హామీలను 2026లో నైనా అమలు చేయాలి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి

ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్: సూపర్ సిక్స్ హామీలలో అమలు కాని హామీలను కనీసం 2026 నూతన సంవత్సరంలోనైనా అమలు చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి కూటమి ప్రభుత్వానికి సూచించారు. ఆదివారం ప్రొద్దుటూరులో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చేటందుకు సూపర్ సిక్స్ హామీలు ప్రధాన కారణమన్నారు. ప్రజలు నమ్మి ఓట్లు వేశారు. కూటమి అధికారంలోకి వచ్చింది అధికారంలోకి వచ్చి 19 నెలలైనా సూపర్ సిక్స్ హామీలలో ప్రధానమైన హామీలు అమలు చేయకపోవడం శోచనీయం అన్నారు.

**నిరుద్యోగ భృతి**

కూటమి పార్టీలు అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి కింద ప్రతి నిరుద్యోగి నెలకు 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. అధికారంలోకి వచ్చి 19 నెలలైనా ఈ హామీ అమలు కాలేదు. నెలకు 3000 రూపాయలు కాదు కదా మూడు రూపాయలు కూడా ఇవ్వలేదు. ఈ 19 నెలల కాలంలో ఒక్కొక్క నిరుద్యోగికి 57 వేల రూపాయలు చొప్పున కూటమి ప్రభుత్వం ఎగ్గొట్టింది.రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ఈ విధంగా యువతను నమ్మించి మోసగించింది కూటమి ప్రభుత్వం.

**ఆడ బిడ్డ నిధి**

కూటమి పార్టీలు అధికారంలోకి వస్తే 19 - 59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఆడబిడ్డకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. అధికారంలోకి వచ్చి 19 నెలలైనా ఈ హామీ అమలు కాలేదు.నెలకు 1500 రూపాయలు కాదు కదా 15 రూపాయలు కూడా ఇవ్వలేదు.రాష్ట్రంలో ఈ మధ్య వయస్సు



గల ఆడబిడ్డలు కోటి 20 లక్షల మంది ఉన్నారు.ఒక్కొక్కరికి నెలకు 1500 రూపాయలు చొప్పున ఈ 19 నెలల్లో రూ.28,500లు ఎగ్గొట్టడం జరిగింది.

**50 ఏళ్లకే పెన్షన్**

బిసి, ఎస్సి, ఎస్టి, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. అధికారంలోకి వచ్చి 19 నెలలైనా ఆ హామీ అమలు కాలేదు . రాష్ట్రంలో 17 లక్షల మంది ఈ పథకం కింద అర్హులవుతారు. నెలకు 4000 రూపాయలు చొప్పున ఒక్కొక్కరికి 76 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం ఎగొట్టింది. మాట తప్పడం, మడమ తిప్పడం మంచిది కాదు. ఇచ్చిన మాట ప్రకారం వచ్చే ఫిబ్రవరి మాసం నుంచైనా పై మూడు హామీలను అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గానికి గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన ఎస్ ఎం డి పూల నజీర్, మాజీ పొద్దుటూరు పట్టణాధ్యక్షుడు జిల్లాని భాష, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, చిన్నకోట్ల నాగరాజు, ఐచర్ రమణ, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# వేమన సేవా సమితి ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు పంపిణీ

ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: వేమన జయంతిని పురస్కరించుకుని ప్రొద్దుటూరు వేమన సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం అనిబిసెంట్ పురపాలక ఉన్నత పాఠశాల ఆవరణంలోని పుట్టపర్తి నారాయణాచార్యులు ప్రథమ శ్రేణి పురపాలక శాఖ గ్రంథాలయంలో పద్య పఠనం చిత్రలేఖనం పోటీలను నిర్వహించి ముఖ్య అతిథులుగా హాజరైన ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రముఖ వైద్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి వేమన సేవా సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మురికూటి సూర్యనారాయణ రెడ్డి గజ్జల వెంకటేశ్వర రెడ్డిల చేతుల మీదుగా ప్రశంసా పత్రము వేమన శతకము మరియు నగదు బహుమతులను ప్రధానం చేశారు పద్య పఠనం పోటీలలో రమణ మహర్షి హైస్కూల్ విద్యార్థిని టీ వెంకట వైష్ణవి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి జి వేద విశ్వాస్ శ్రీ సాయి రవీంద్ర స్కూల్ విద్యార్థిని వి చైతన్య ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు చిత్రలేఖనం పోటీలలో టీవీ ఆర్ హై స్కూల్ విద్యార్థి కే మహిదర్ రెడ్డి గౌతమ్ హై స్కూల్ విద్యార్థినులు పి షణ్ముఖ రిషిత ఏం చేతనలు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు మరియు పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు అందరికీ ప్రశంసాపత్రము ప్రోత్సాహక బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమన ప్రజాకవి అని వేమన పద్యాలు నాటితరం నేటితరం భావితరాలకు కూడా ఆచరణీయం మార్గదర్శనీయం సమాజ సంస్కరణకు మూలమైనవని అటువంటి మహనీయుల స్మారకార్థం వేమన సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా విద్యార్థులను ప్రోత్సహిస్తూ మన పూర్వీకుల ఆదర్శవంతమైన జీవిత విశేషాలు విద్యార్థుల హృదయాలలో



నిక్షిప్తం చేస్తూ వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం ఈ కార్యక్రమంలో మేము భాగస్వాములం కావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మొడంపల్లి ఉర్దూ పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇమామ్ హుస్సేన్ వేమన సేవాసమితి సేవాసమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు ఎం సూర్యనారాయణ రెడ్డి గజ్జల వెంకటేశ్వర రెడ్డి కోశాధికారి జి ఎన్ సాయికుమార్ గ్రంథాలయ అధికారిని తిరుపతమ్మ న్యాయ నిర్ణీతలు డ్రాయింగ్ మాస్టర్ ఎస్ నాగరాజ ఆచారి విశ్రాంత తెలుగు పండితులు మద్దిలేటి తెలుగు పండితులు సుధాకర్ వెంకటేశ్వర ప్రసాద్ వెంకటస్వామి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## బ్రహ్మ బాబా జీవితం సాధారణంలో..మహోన్నతం..!

**విశ్వశాంతి దినోత్సవంలో రాజయోగిని గీతా దీదీ**




కడప టౌన్, మేజర్‌న్యూస్: ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపకులైన పితాశ్రీ ప్రజాపిత బ్రహ్మబాబా 57వ (వర్ధంతి)స్మృతి దినమును విశ్వశాంతి దినోత్సవంగా ప్రపంచ వ్యాప్తంగా అన్ని బ్రహ్మ కుమారీస్ సేవా కేంద్రం వారు జరుపుకుంటున్నారని ఆంధ్రఅబశ్రీశ్రీ–అబశ్రీశ్రీఅబశ్రీశ్రీ , కర్ణాటక సబ్ జోన్ అదనపు ఇన్చార్జి రాజయోగిని గీతా దీదీ అన్నారు.ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, కడప ఓం శాంతి నగర్ సేవాకేంద్రం నందు "విశ్వ శాంతి దినోత్సవ" కార్యక్రమాన్ని నిర్వహించారు.రాజయోగిని గీతా దీదీ,అతిథిలుగా ప్రభుత్వ దంత వైద్య కళాశాల ప్రొఫెసర్ డా..బాలసుబ్రహ్మణ్యం, ప్రముఖ గైనకాలజిస్ట్ డా.సామా సుధ బ్రహ్మకుమారీ అక్కయ్యలు శాంతి స్థూపంకు పూలమాలలతో అలంకరించి, జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమంను ప్రారంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపిత బ్రహ్మబాబా జీవితంలోని 18 అధ్యాయాలను వివరించారు. సమర్పణ, నిశ్చయం , త్యాగం, వైరాగ్యం, బ్రహ్మచర్యం, పవిత్రత, ఇముడ్చుకోవడం, ఎదుర్కోవడం , జ్ఞానం, మురళి తదితరాల గురించి తెలిపారు. సమూహం లో సమతుల్యత , నస్టోమోహ,స్మృతి స్వరూపం లాంటి ఈ లక్షణాలను మన జీవితంలో కూడా ఆచరించి సంపన్నంగా, సంపూర్ణంగా మారాలని తెలియజేశారు. బ్రహ్మబాబా జీవితం సాధారణతలో మహోన్నతం అన్నారు. బ్రహ్మబాబా రుద్రజ్ఞాన యజ్ఞంను మాతల శిరస్సుపై నిలిపి మాతృమూర్తులను సమాజంలో ముందుకు తీసుకువచ్చి మహిళలకు గౌరవం అందించారు. సేవా మనస్తత్వాన్ని తెలుసుకొని ఎల్లప్పుడూ సేవలో బిజీగా ఉండాలని తెలియజేశారు.బ్రహ్మకుమారీ ప్రదీప అక్కయ్య ప్రత్యేక రాజయోగ మెడిటేషన్ చేయించి, క్లాస్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీ ఈశ్వరీ అక్కయ్య, ఇతర టీచర్ అక్కయ్యలు,ఈశ్వరీయ కుటుంబ సభ్యులు (సాధకులు) తమ శ్రద్ధాంజలి అర్పించారు.

## ప్రజల గుండెల్లో చిరస్వనియుడు ఎన్టీఆర్

**ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు**

**ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకుల ఘన నివాళి**



చిట్వేలి మేజర్ న్యూస్ : దివంగత నేత మాజీ సీఎం నందమూరి తారక రామారావు, 30 వ వర్ధంతి వేడుకలు కొత్త బస్టాండ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి విశ్వనాథం నాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి నాయకులు విశ్వేశ్వర్ నాయుడు, నూతనంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన కాకర్ల నాగార్జున నాయుడు, మండల కమిటీ కాకర్ల లారీ సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు బాలు రామానుజన్ నాయుడు, ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఆయన అభిమానులు తెలుగుదేశం పార్టీ మహిళా మణులు అధిక సంఖ్యలో ఎన్టీఆర్ విగ్రహం వద్దకు వచ్చినవాళ్లు అర్పించడం జరిగింది. నాయకులందరూ ఎన్టీఆర్ అమర్రహే అని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలు హోరెత్యాయి, ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి టెంకాయలు కొట్టి నివాళులర్పించారు. ఎన్టీ రామారావు రాజకీయ చరిత్ర ఓ మరువలేని చరిత్ర అన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయిన నాయకుడు ఎన్టీ రామారావు, అని అలాంటి మహానుభావుడిని స్మరించుకుంటూ వర్ధంతిని జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొండా వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మించల అనంతయ్య యాదవ్, మాజీటిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు నాయని బాలాజీ, మాజీ ఎంపీటీసీ కట్టా లోకేష్, యాదవ సంఘం నాయకులు శంకరయ్య, మన్నూరు సుధీర్ కుమార్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జులు వెంకటేష్ రాజు, ముంగటవల రాజశేఖర్ నాయుడు, కో క్లస్టర్ నాయకులు కట్ట గిరిబాబు, దుగ్గిన వెంకటయ్య, రాయన సుబ్బరాయుడు, దేరంగుల వెంకటేష్, యూనిట్ ఇంచార్జ్ తుందా నవీన్, గుండయ్య, టౌన్ గ్రామ కమిటీ అధ్యక్షులు పగడాల వెంకటేష్, పంతగాని పెంచలయ్య, కరీం భాష, చిట్వేలి హై స్కూల్ కమిటీ చైర్మన్ శంకర్ రాజు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూపాయకో తమలపాకు

**బంగారాన్ని తలపిస్తున్న తమలపాకు తోటల విలువ**
**30 ఏళ్లలో ఎన్నడూ లేని పరిస్థితులు -- చిల్లరకు అమ్ముకోలేని స్థితిలో వ్యాపారులు**



చెన్నూరు మేజర్ న్యూస్: ప్రాచీన కాలం నుంచి తమలపాకులను లక్ష్మీదేవితో పోలుస్తారు. అలాగే పుణ్యకార్యాలు, శుభకార్యాల్లో తమలపాకు అనివార్యంగా ఉపయోగిస్తారు. అటువంటి తమలపాకు రైతులను ధరల విషయంలో ఒకప్పుడు ఏడిపించి, మరోప్పుడు నవ్వించే పరిస్థితులు ఉంటాయని మరోసారి నిరూపితమైంది. ఈ నెలలో నమోదైన ధరల పెరుగుదల చూస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. దశాబ్దాలుగా స్థిరంగా ఉన్న తమలపాకులకు ఈసారి ఊహించని స్థాయిలో గిరాకీ పెరిగింది. పరిస్థితి ఎలా ఉందంటే ఒక్క రూపాయికి ఒక్క తమలపాకు అమ్మే దశకు చేరింది. గత 30 సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా ధరలు అమాంతంగా పెరిగాయి. దీంతో చిల్లర దుకాణాల్లో చిల్లరకు అమ్ముకోలేని పరిస్థితుల్లో వ్యాపారులు గందరగోళానికి గురవుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ రెండు నెలలు మూఢం కావడంతో శుభకార్యాలు లేకపోవడం, ముఖ్యంగా పెళ్లిళ్లు, గృహప్రవేశాలు, సారెలు, పూజా కార్యక్రమాలు జరగకపోవడం వల్ల డిమాండ్ తగ్గాల్సిన సమయంలో ధరలు రెక్కలు కట్టాయి. రైతులకు రెక్కలు వచ్చినట్లయితే, వ్యాపారులకు మాత్రం రెక్కలు విరిగినట్లుగా పరిస్థితి మారింది. చలికాలం, అధిక వర్షాలు, తెగుళ్ల ప్రభావంతో సగానికి పైగా తమలపాకు తోటలు నాశనం కావడం ఒక కారణమైతే, మహారాష్ట్ర, కర్ణాటక, చెన్నై, హైదరాబాద్ ప్రాంతాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో అక్కడ ఉత్పత్తి తగ్గడం మరో ప్రధాన కారణంగా మారింది. ఫలితంగా ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. ఇంతకుముందు ఒక గంప (సుమారు 2,500 ఆకులు) ధర రూ.500 నుంచి రూ.600 వరకు ఉండగా, ప్రస్తుతం అది రూ.1,500 నుంచి రూ.1,800 వరకు పెరిగింది. దీనికి తోడు సంక్రాంతి పండుగ రావడంతో రోజురోజుకూ ధరల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. జనవరి నెల దాటిన తరువాత మాత్రమే ధరలు కొంత స్థిరపడే అవకాశముందని వ్యాపారులు, రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో తెగుళ్లకు బలైన తోటల రైతుల పరిస్థితి వర్ణనాతీతం. అదే సమయంలో అదృష్టవశాత్తు తోటలు బాగా ఉన్న రైతులకు మాత్రం సిరుల పంట కురుస్తోంది. బంగారం ధరలు ఎలా ఆకాశాన్ని అంటాయో, అలాగే తమలపాకు ధరలు కూడా పెరగడంతో పంట ఉన్న రైతులకు పండుగ వాతావరణం నెలకొంది. గత నెల రోజుల క్రితం వరకు ఎకరా తమలపాకు తోటల ధర రూ.20 వేల నుంచి రూ.30 వేల మధ్య ఉండగా, ప్రస్తుతం అవే తోటలు రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర వరకు పలుకుతున్నాయి. దీంతో పంట ఉన్న రైతులకు ఒక్కసారిగా లాటరీ తగిలినట్లైన పరిస్థితి ఏర్పడింది. గత రెండు నెలల క్రితం మార్కెట్లలో తమలపాకు గంపలు వేయొద్దని చెప్పిన వ్యాపారులు, నేడు కనీసం 10 గంపలైనా వేయాలని ముందుగానే డబ్బులు పంపే స్థితికి వచ్చారు. ఒకప్పుడు సరుకు వేసిన పది రోజులకైనా డబ్బులు చెల్లించని వ్యాపారులు, ఇప్పుడు ముందే చెల్లిస్తామని రైతులను వేడుకోవడం విడ్డూరంగా మారింది. దళారులు మాత్రం రోజురోజుకు పెరుగుతున్న ధరల మధ్య ఏమీ చేయలేని పరిస్థితుల్లో నిలిచిపోయారు.

గత రెండేళ్లుగా ఆకులు అమ్ముడుపోక, పంటను వదిలేయాలనే స్థితిలో ఉన్న రైతులకు ఒక్కసారిగా పరిస్థితులు అనుకూలంగా మారాయి. ధరలు ఆకాశాన్ని తాకడంతో రైతుల ఆశలు మళ్లీ చిగురించాయి. వచ్చే ఏడాది తమలపాకు తోటలను విస్తారంగా సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. చెన్నూరు, కాజీపేట, దువ్వూరు, వనిపెంట, వేంపల్లి, కమలాపురం, చిన్నచపల్లి, నాగిరెడ్డిపల్లి తదితర ప్రాంతాల్లో వందల ఎకరాల్లో తమలపాకు సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారని తెలుస్తోంది. ఒకప్పుడు పెట్టుబడి కూడా రాక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతుల జీవితాల్లో ఒక్కసారిగా వెలుగులు నిండాయని ఈ పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి.

## ఘనంగా నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి



కలకడ మేజర్ న్యూస్; తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన మహానేత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం కలకడ లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. కలకడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మదిపట్ల సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మదిపట్ల సూర్య ప్రకాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేసిన మహానేత ఎన్టీ రామారావు అని కొనియాడారు. రాజకీయాలను ప్రజల గడప దాకా తీసుకెళ్లిన నాయకుడు ఆయనేనని తెలిపారు. పేదలకు భరోసా కల్పించే పథకాలు, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసి సాగించిన పాలన ఎన్టీ రామారావు ప్రత్యేకతగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రిగా పేదల పక్షాన నిలబడి పాలన సాగిస్తూ సంక్షేమ కార్యక్రమాల ద్వారా కోట్లాది మంది ప్రజల హృదయాల్లో చోటు సంపాదించుకున్నారని అన్నారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలకు ఎన్టీ రామారావు అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. తెలుగు జాతి ఉన్నంతకాలం ఆయన పేరు, ఆయన ఆశయాలు తెలుగు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు వెంకటరమణ నాయుడు, మండల తెలుగుదేశం నాయకులు వెంకటరమణ, మిషన్ పెద్దన్న, ఆనంద రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ముబారక్ అలీ,తారకేశ్వర్, యూనిట్ ఇంచార్జ్ జిలాని, మైనార్టీ నాయకులు కాజా, ఇర్ఫాన్ గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుజాతి కీర్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్

**- కొనియాడిన ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా**



మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగుజాతి కీర్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి,కమ్మగడ్డవీధి నందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ రాజకీయాలను కాంగ్రెస్ పార్టీ శాసిస్తున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే అత్యధిక స్థానాల్లో పార్టీని గెలిపించి తెలుగు ప్రజల సత్తా ఏమిటో చూపించారన్నారు.అనంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారన్నారు.ఇక సినీ రంగంలో అనేక చిత్రాలలో నటించి పౌరాణిక చిత్రాలలో శ్రీకృష్ణుడు,రాముడు,దుర్యోధనుడు,కర్ణుడు వంటి పాత్రలలో ఒదిగిపోయి ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తి ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తూ ఏపీ ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల విద్యాసాగర్,మోడెం సిద్ధప్ప,రామిశెట్టి ఆంజనేయులు,పచ్చిపాల రామకృష్ణ ఆచారి,రామిశెట్టి నీలకంఠ,బాబు నాయుడు,నాదెండ్ల అరుణ్ తేజ,పూసా మోహన్ రెడ్డి,గుత్తికొండ త్యాగరాజు,తమ్మిశెట్టి రామకృష్ణ,కొత్తిండ్లు దొరస్వామి నాయుడు,ఎం.చంద్రశేఖర్,విజయమ్మ,రాధమ్మ,పులి మహాలక్ష్మి పెద్దఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ అనంతపురం గంగమ్మ తల్లీ దేవాలయ అర్చకుల మార్పు



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్; లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం లో వెలసినటువంటి శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి దేవస్థానం నందు ఎన్నో సంవత్సరాలుగా అనాదిగా వస్తున్నటువంటి సాంప్రదాయ ప్రకారం యాదవ సోదరుల మూడు కుటుంబాల అర్చకుల మార్పు గంగమ్మ జాతరకు నెల ముందు జరిగే పార్వేట ఉత్సవం ముందు రోజు జరుగుతుంది గంగమ్మ జాతరకు 2025 వ సంవత్సరం అర్చకులుగా పనిచేసిన చెల్లు గంగన్న తండ్రి బసన్న నుండి ఆదిమూలం చిన్నప్ప తండ్రి గంగన్న కు ,కార్యనిర్వాహణ అధికారి కే శ్రీనివాసులు సమక్షంలో 2026 జాతరకు అర్చకత్వం మార్పు కార్యక్రమం జరిగినది.

# లక్కిరెడ్డిపల్లిలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన తెలుగు తమ్ముళ్లు

లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్; లక్కిరెడ్డిపల్లి మండలం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు పద్మశ్రీ, స్వర్గీయ డాక్టర్ ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు తమ్ముళ్లు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యనమల మదన్మోహన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవలు వెలకట్టలేనివని, తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచాన్ని చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక విప్లవాత్మక పథకాలు ప్రవేశపెట్టి తెలుగువారి గుండెల్లో స్థిర స్థాయిగా ఎన్టీఆర్ నిలిచాడు అన్నారు. పార్టీ స్థాపించిన అనతికాలంలోనే ప్రజల ఆదరణ అభిమానలను పొంది ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను నేటికీ ప్రజలు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, యువనేత శ్రీ నారా లోకేష్ బాబు రాష్ట్ర రవాణా,యువజనవ క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు శ్రీ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ గారు, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, క్లస్టర్ కన్వీనర్ శంకరపు జయరాం గారు,మద్ది రేవుల సింగిల్విండో అధ్యక్షుడు బత్తిన దేవేంద్ర రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చెల్లు శ్రీనివాస్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి అమీర్ భాష, టిడిపి సీనియర్ నాయకులు



మండ్ల రామాంజనేయులు,సిద్దక వెంకట్రామిరెడ్డి,జనార్ధన్ రెడ్డి, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, బోసు యాదవ్, గోవిందు వెంకటేశు, కావలి ఆంజనేయులు, రెడ్డప్ప రెడ్డి, గన్మెన్ రాజు, యోగాంజనేయులు, బిజెపి కృష్ణయ్య, మూగి రమణ, మురికినాటి వెంకటరమణ, మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ, గవర్నమెంట్ హాస్పిటల్ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, 8కోనేటి శ్రీను, టీచర్ రామచంద్ర, సహదేవ, రజాక్, చింతకుంటపల్లి బాబు, రామచంద్ర, తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, ముక్తార్ అహ్మద్, రిజ్వాన్, డీలర్ అన్వర్ భాష, ఓబులేసు, కుర్నూతుల శ్రీను, తుమ్మల మల్లికార్జున,కిరణ్, ఆదిమూలం గంగయ్య, పెండ్యం రామాంజనేయులు,అశోక్, మక్బుల్, నాగ శేష, వివేకానంద రెడ్డి, గంగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ హేమంత్ కుమార్ నాయుడు, సునీల్,టిడిపి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జాతీయ మత్స్యకారుల సంఘం రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడిగా వేంకటేశ్వర



సంబేపల్లి మేజర్ న్యూస్ : జాతీయ మత్స్యకారుల సంఘం (నాఫ్) రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడిగా ఉల్లిత్తుల వేంకటేశ్వర నియమితులయ్యారు. సంబేపల్లి కి చెందిన ఉల్లిత్తుల వెంకటేశ్వర కు ఆదివారం స్థానిక దేవరాయ నల్లగంగమ్మ దేవస్థానం నందు రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు మాట్లాడుతూ గత 47 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో ఈ సంఘం మత్స్యకారుల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారుల సమస్యలపై, హక్కుల పరిరక్షణకు ఎల్లపుడూ పోరాటాలు చేయడమే ధ్యేయమని తెలిపారు. సంఘంలోని సభ్యులు జాతీయ స్థాయిలో ఉన్నతమైన స్థాయిల్లో గుర్తింపు పొందారన్నారు. కేవలం ఒక మత్స్యకార కులానికి పరిమితం కాకుండా ఏపీలోని 14 మత్స్యకార ఉపకులాల కోసం సంఘం పని చేస్తున్నట్లు తెలిపారు. 7 అసెంబ్లీ స్థానాలలోని మండల కమిటీలను ఏర్పాటు చేసి భారీ ఎత్తున రాయచోటి లో కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. ఉల్లిత్తుల వేంకటేశ్వర మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎంపిక చేయడంతో మోసా అప్పలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంటు పరిధిలోని మత్స్యకారుల సమస్యలు తీర్చడానికి కృషి చేస్తూ.. వారి అభివృద్ధి, సంక్షేమానికి తోడ్పడుతానని తెలిపారు. కమిటీ లను ఏర్పాటు చేయడానికి మత్స్యకారులు సహకరించాలని కోరారు. అనంతరం అప్పలరాజును దుష్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ జింక కళ్యాణ్ జాతీయ మత్స్యకారుల సంఘం ఉత్తరాంధ్ర ఇన్చార్జి పీక్కి కొర్లయ్య, రాజంపేట పార్లమెంటు నాయకులు ఆవుల మహేష్, ఉల్లిత్తుల రెడ్డిమోహన్ మత్స్యకారులు పాల్గొన్నారు.

# భద్రకాళి ఆలయంలో అమావాస్య పూజలు



చిట్వేలి మేజర్ న్యూస్ : చిట్వేలి మండల కేంద్రంలో వెలసిన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి, ఆలయంలో అమావాస్య సందర్భంగా భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అమావాస్య వేళలో హోమాలు నిర్వహించడం ద్వారా భక్తులకు సుఖ సంతోషాలు కలుగుతాయని బాధలను తొలగించి అమ్మ వారి కృప కటాక్షం కలుగుతుందని ప్రగాఢ నమ్మకం. ఈ ఆలయంలో ప్రతి అమావాస్య కూడా ప్రత్యేకతను సంతరించుకొని ఆలయ నిర్వాహకులు ఈ యొక్క హోమాలు నిర్వహిస్తూ ఉంటారు. అమావాస్యను పురస్కరించుకుని ఉదయం నుండి స్వామి అమ్మవార్లకు అభిషేకాలు కుంకుమార్చనలు నిర్వహించడంతోపాటు సాయంత్రం నుండి ఐదు రకాల హోమాలు నిర్వహిస్తారని పండితులు తెలియజేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాల వినియోగాన్ని నిర్వహిస్తారు.

# మాజీ సీఎం నందమూరి తారకరామారావు ఓ కారణజన్ముడు

## - కొనియాడిన బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్



కురబలకోట,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఓ కారణజన్ముడని అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు.తంబళ్లపల్లె నియోజకవర్గం,కురబలకోట మండలం,అంగళ్లు బస్టాండ్ కూడలిలో ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం పేరిట 1982లో స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి జాతీయ పార్టీలకు ధీటుగా బలోపేతం చేశారన్నారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారన్నారు.రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలిచారన్నారు.రాజకీయాలతో పాటు సినీరంగంలో అద్భుత నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారన్నారు.దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన శక్తివంతమైన నాయకులలో ఎన్టీఆర్ ఒకరని కొనియాడారు.అనంతరం జయహో ఎన్టీఆర్,ఎన్టీఆర్ అమర్ రహే అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లి లోని శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల



లో భాగంగా ఆదివారం అంకురార్పణ కార్యక్రమం అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఉదయం టిటిడి ఏఈఓ గోపీనాథ్ ఆధ్వర్యంలో టీటీడీ అర్చకులు కృష్ణస్వామి, రమేష్ స్వామి ల సారథంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించి అంకురార్పణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా భక్తులు వందలాదిగా పాల్గొని స్వామివారి అంకురార్పణ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ ఆధ్వర్యంలోవెంకటేశ్వర ఆలయం సుందరీకరణ తో పాటు కోసువారిపల్లి పురవీధులు విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కృష్ణమూర్తి, నగేష్, మురళి మరియు కోసువారి పల్లి స్వామివారి భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దమండ్యంలో మాజీ సీఎం ఎన్టీఆర్ వర్ధంతి

## - హాజరైన టిడిపి మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ



పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గం,పెద్దమండ్యం బస్టాండ్ కూడలిలో ఆదివారం ఎన్టీఆర్ 30 వర్ధంతి వేడుకలను టిడిపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి టిడిపి మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్టీఆర్ పాలన ఓ సువర్ణ అధ్యాయమన్నారు.తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడని కొనియాడారు.స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధనకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో నారా శ్రీనివాసులు,బాలసుబ్రమణ్యం,బిక్కా మధుకర్ యాదవ్,సయ్యద్ షావలి,వీర ఓబులేసు పెద్దఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత మూర్ఛ వైద్య శిబిరానికి విశేష స్పందన

## - వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి వెల్లడి



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : అమ్మచెరువుమిట్ట వద్ద గల వెలుగు సంస్థలో ఆదివారం నిర్వహించిన ఉచిత మూర్ఛ వ్యాధి ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని వెలుగు సెక్రటరీ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.జీబీఆర్ ఫౌండేషన్ బాపట్ల,డాక్టర్ గోపాలం శివన్నారాయణ ఎండి (డీఎం) వారిచే వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మూర్ఛ వ్యాధి శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరానికి మదనపల్లె,నిమ్మనపల్లి మండలం,పరిసర ప్రాంతాలవారు హాజరయ్యారు.ఈ శిబిరానికి వచ్చిన రోగులకు డాక్టర్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసి,జాగ్రత్తలు తెలిపయజేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 40 మందికిపైగా హాజరై పరీక్షలు చేయించుకున్నారని సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి తెలిపారు.శిబిరం దిగ్విజయంగా పూర్తియనందున సెక్రటరీ,కన్వీనర్ భాగ్యలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు వార్డెన్ స్వీటీ,ఏఎన్ఎం గీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

## - టిడిపి మైనార్టీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్



వేంపల్లె మేజర్ న్యూస్: దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు టిడిపి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహోన్నతమైన వ్యక్తి దివంగత ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ఏపి సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి ఆధ్వర్యంలో సంక్షేమ, అభివృద్ధి మరింత ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి టిడిపి కుటుంబ సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపి రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, నాయకులు శివకృష్ణారెడ్డి, రజనీకాంత్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, పివి రమణ, ఎద్దుల కొండ్రాయుడు, కృష్ణారెడ్డి, తక్కెల షరీఫ్, డా.కరిముల్లా, పాపిరెడ్డి, బక్షు, వేణుగోపాల్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# హెూల్ సెల్ వ్యాపారస్తులతో తీవ్రంగా నష్టపోతున్నాం

## - షమీమ్ అస్లాం,వైస్ చైర్మన్లకు రిటైల్ వ్యాపారులు మొర



మదనపల్లె,మేజర్ న్యూస్ : సంత మార్కెట్లోని హెూల్ సేల్ వ్యాపారస్తులతో తీవ్రంగా నష్టపోతున్నామని మీరైనా ఆదుకోండి అంటూ వైకాపా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్,ఏపీఎండిసి మాజీ చైర్ పర్సన్ షమిమ్ అస్లాం,మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటా చలపతిలకు రిటైల్ వ్యాపారస్తులు మొరపెట్టుకున్నారు.వ్యాపారం జరగక నష్టపోతున్న కొంతమంది వ్యాపారస్తుల విజ్ఞప్తి మేరకు ఆదివారం షమీమ్ అస్లాం,జింకా వెంకట చలపతి,వినూత భాయ్ తదితరులు మార్కెట్ ను సందర్శించారు.ఈ మార్కెట్ నందు చాలామంది హెూల్ సెల్ వ్యాపారస్థులు ఉన్నారని,వారి వద్ద చిన్నపాటి వ్యాపారస్తులు పలురకాల కూరగాయలు కొనుగోలు చేసి రిటైల్ గా అమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారు.మార్కెట్ కు వచ్చిన ప్రజలకు కాల్ కిలో,అర్ధ కిలో,కేజీ ఇలా అమ్ముకుంటారు.ఇలా కొన్నాళ్ళు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగింది.ఈ తరుణంలో గత కొన్ని రోజులుగా హెూల్ సెల్ గా అమ్మే వ్యాపారస్థులు సైతం కాల్ కిలో,అర్ద కిలో,కేజీలుగా అమ్మేస్తున్నారు.హెూల్ సెల్ వ్యాపారస్థుల వద్ద కొనుగోలు చేసిన రిటైల్ వ్యాపారస్థులకు వ్యాపారం జరగక కూరగాయలు అలాగే మిగిలిపోతున్నాయి.ఎలా వ్యాపారం చేసుకుని బతకాలి అంటు వైసీపీ నేతల వద్ద కన్నీరు మున్నీరుగా విలపించారు.రిటైల్ వ్యాపారస్థుల సమస్యలు విన్న షమిమ్అస్లాం,జింకా వెంకట చలపతిలు బాధపడకండి,అండగా ఉంటామని భరోసా కల్పించారు.చిన్నచిన్న వ్యాపారస్థుల పొట్ట కొడుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పైగా ఈ హెూల్ సెల్ వ్యాపారస్థులు వారికి కేటాయించిన స్థలం కన్నా అదనంగా రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారన్నారు.ఒక్కొక్కరు రెండు,మూడు షెడ్లను అక్రమంగా నిర్మించుకున్నారన్నారు.వీరి పెత్తనం ఎక్కువగా ఉంది,వారి వల్ల రెండు మూడు రోజులుగా కూరగాయలు అమ్ముడుపోక చిన్న వ్యాపారస్థుల ఇబ్బందులు పడుతున్నారన్నారు.అంతేకాకుండా 150 రూపాయలు గేట్ వసూలు చేసి 50 రూపాయలకు రసీదులు ఇస్తున్నారు.ముందే వ్యాపారం జరగక ఇబ్బంది పడుతున్న వారిపై అదనంగా గేటు వసూలు చేయడం చాలా బాధాకరం.ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే సంత మార్కెట్ నందు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# ఆయన కలెక్షన్లలో ఫుల్ : విధుల హాజరుకు నిల్

## స్థానికంగా నివాసం ఉండి విధులు నిర్వహించాల్సిన అధికారి మధ్యాహ్నం 12 గంటలకు రాక సాయంత్రం ఐదు గంటలకు పోక

## 9 సంవత్సరాల ఆయన చరిత్రలో స్థానికంగా నివాసం ఉన్నట్టు ప్రభుత్వం దగ్గర తీసుకుంటున్న నగదు ఎవరి బాధ్యత

చిట్వేలి మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖ అంటే ప్రజలకు కంటి చూపు ఎలాగనో వెలుగును ప్రసాదించే ఆ శాఖ కూడా ప్రజలకు అంతే ముఖ్యమని భావిస్తారు. కానీ ఇక్కడ మాత్రం ఆడిందే ఆట పాడిందే పాట అన్న విధంగా 9 సంవత్సరాలు పాటు స్థానికంగా నివాసం ఉండి విధులు నిర్వహించాల్సిన విద్యుత్ శాఖ మండల స్థాయి అధికారి ఇప్పటికీ చిట్వేలి లో నివాసం ఉన్నట్టు హెచ్ ఆర్ ఏ ప్రభుత్వం నుండి తీసుకుంటున్నాడు. సబ్ డివిజన్ అధికారి కంతు కూడా ఇదే. మండల స్థాయి ఆ శాఖకు సంబంధించిన అధికారి రాజంపేటలో నివాసం ఉంటున్నట్లు సమాచారం. చిట్వేలి మండలంలో ఆయన 9 సంవత్సరాల పాటు విధులు నిర్వహిస్తున్నారు. అప్పటినుండి ఇప్పటిదాకా చిట్వేలి లో కాపురం ఉన్నట్టు ప్రభుత్వ లెక్కల్లో చూపుతూ ప్రభుత్వాన్ని ఆ శాఖ ఉన్నత స్థాయి అధికారులను మోసం చేస్తున్నారు. అన్న మాటలు చిట్వేలి మండలంలో గుప్పుమంటున్నాయి. ఇక ఆయన చరిత్ర చెప్పుకుంటూ పోతే చాలా ఉంది. అది ఆయన వృత్తిపరంగానే ఇక అసలు కథ చూద్దాం సబ్స్టేషన్ల నిర్వహణ అధికారి గా విధులు నిర్వహించే ఆయన శాఖకు అందించాల్సిన సేవలు సబ్స్టేషన్ నిర్వహణ మరియు పర్యవేక్షణ బాధ్యత ఆ అధికారిపై ఉంటుంది. 9 సంవత్సరాల నుండి ఆయన విధులు ఇక్కడ నిర్వహిస్తున్న సబ్ స్టేషన్ లో సమస్య తలెత్తినప్పుడు మాత్రమే ఆయన ఉలిక్కిపడతాడే తప్ప అప్పటివరకు ఆయన విధులు ఆయనకు కనపడవు. ఎర్త్ స్తంభాలకు నీరు అందకపోతే ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో అది ఎవరి నిర్లక్ష్యం వలన జరిగిన ఎలాంటి చర్యలు తీసుకుంటారో తెలిసిన ఆ అధికారికి ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. సబ్స్టేషన్ల పై నిర్లక్ష్యం చూపుతున్న అధికారిపై ఎర్త్ పూలుకు నీరు అందించకపోతే ఏమవుతుంది అన్నదానికి విద్యుత్ ప్రమాదాలను నివారించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారిపై తీసుకునే చర్యలు ఒకటి విభాగీయ చర్యలు అధికారి నిర్లక్ష్యం వహించినట్లు తేలితే విభాగీయ చర్యలు తీసుకోవచ్చు ఇందులో ఆ అధికారికి నోటీసు జారీ చేయడం జీవిత భృతి నిలిపివేయడం పదోన్నతి నిలిపివేయడం వంటివి ఉంటాయి. రెండు క్రమశిక్షణ చర్యలు ఆ మండల స్థాయి అధికారి నిర్లక్ష్యం వహించినట్లు తేలితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవచ్చు. కంటికి కనపడి ఆ సబ్ స్టేషన్లు అలా ఉన్న ఇంకా అధికారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు అన్న ప్రశ్నలు ప్రజల నుండి కోకోలుగా వినిపిస్తున్నాయి. చిన్నదని వదిలేస్తే పెద్ద ప్రమాదం జరుగుతుందని ఆ శాఖకు సంబంధించిన నిపుణులే అంటున్నారు. ఇలా అని తేలితే ఆ అధికారిపై కేసు కూడా నమోదు చేయడం ఆయన్ను అరెస్టు చేయడం వంటివి ఉంటాయని వినియోగదారులకు నష్టం వాటిల్లిన విషయం ఆయన పర్యవేక్షణలో జరిగిందని నిర్ధారణ అవితే ఆర్థిక జరిమానా కూడా విధించవచ్చు. కానీ ఆ అధికారిపై తీసుకునే చర్యలు విభాగం



మరియు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఇంతటి చరిత్ర ఉన్న ఆయనకు ఎర్త్ పోల్స్ కు నీరు అందించే విషయంలో ఆ శాఖలో ఇవన్నీ ఆయనకు తెలిపి ఉండరా అని ప్రజలే ప్రశ్నిస్తున్నారు. నీరు అందకపోతే వాటి వల్ల వినియోగదారులకు వెళ్లే విద్యుత్ ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. ఎర్త్ రెసిడెన్సి పెరుగుదల వల్ల విద్యుత్ షాక్ ప్రమాదం పెరుగుతుంది. మరియు వినియోగదారులకు వెళ్లి విద్యుత్ లైన్లలో షార్ట్ సర్క్యూట్ ఏర్పడవచ్చు కూడా ఇలాంటి సందర్భాల్లో అగ్ని ప్రమాదం కూడా సంభవించవచ్చు విద్యుత్ సరఫరా అంతరాయం కూడా కలగవచ్చు ఎర్త్ స్తంభాలకు వీరు అందకపోతే ఎంత ప్రమాదమో ఆ శాఖలో ఉన్న ఉన్నత స్థాయి వారికి క్షుణ్ణంగా తెలుసు. ఎర్త్ ఫిట్ లో ఉన్న మిశ్రమాన్ని సక్రమంగా నిర్వహించాలి అలాగే విద్యుత్ సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించడం మరియు విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. సాధారణంగా ఎర్త్ ఫిట్ లో ఉన్న మిశ్రమం కార్బన్ పొడి ఎండిపోయి ఎర్త్ రెసిస్టెన్స్ పెరుగుతుంది తద్వారా సబ్ స్టేషన్ లోనే పరికరాలకు నష్టం కలిగించవచ్చు ఇక సబ్స్టేషన్ కి అంత నష్టం జరుగుతుంది అని తెలిసినా ఈ తొమ్మిది సంవత్సరాల పాలన సాగిస్తున్న ఆ శాఖకు సంబంధించిన ఆ మండల అధికారికి ఇవన్నీ తెలియదా అంటే తెలుసు కానీ నేను చెప్పిందే వేదం నా పని సాగుతుంది సాగిస్తా అన్నట్లు ఆయన తీరు ఉన్నట్లు కనపడుతుంది. ఇది ఒక్కటే కాదు విద్యుత్ త్ రంగానికి తీరని లోటు తీరని నష్టం ప్రభుత్వం అందిస్తున్న పరికరాల ద్వారా కూడా వినియోగదారులకు రైతులకు నష్టం వాటిల్లే పరిస్థితి ఈ అధికారి చేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆధారాల తో బయటపెట్టే రోజు కూడా దగ్గర్లోనే ఉందని పలువురు వినియోగదారులు ఆ అధికారి చేతిలో నలిగిన వారు మండలంలో చాలామంది ఉన్నారని సమాచారం. ఇక ఆ అధికారి భాగవతం ఉన్నత స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దామని వినియోగదారులు అంటున్నారు.

# వెలిగల్లు ప్రాజెక్టు నుంచి అన్ని చెరువులకు సాగునీరు

## వెలిగిల్లు కాలవను తెగ్గొట్టే వారిపై కఠిన చర్యలు

## ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరత్ కుమార్ నల్లపరెడ్డి

గాలివీడు,మేజర్ న్యూస్; వెలిగల్లు ప్రాజెక్టు నుంచి గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం మండలాల్లో నీరు అందే అవకాశం ఉన్న ప్రతి చెరువును తప్పనిసరిగా నింపాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పలుమార్లు తమకు తెలియజేశారని, ఆయన ఆదేశం మేరకు చెరువులను నింపడం జరుగుతున్నదని ప్రాజెక్టు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరత్ కుమార్ నల్లపరెడ్డి తెలిపారు. మంత్రి స్వయంగా ఆగస్టు 3వ తేదీన వెలిగల్లు ప్రాజెక్టు నుంచి కాలువలకు నీటిని విడుదల చేశారని, ఆయన ఆదేశాల మేరకు ఆగస్టు 3 నుంచి ఇప్పటివరకు దాదాపు 79 చెరువులు,కుంటలు మరియు కొన్ని చెక్డ్యామ్లు సుమారు 1.40 టీఎంసీల నీటితో నింపగలిగామని వెల్లడించారు. ప్రస్తుతం వెలిగల్లు ప్రాజెక్టు 90 శాతం నిండుగా ఉండగా, రెండు సంవత్సరాలకు సరిపడా నీటి నిల్వ ఉందని తెలిపారు.అంతేకాకుండా హంద్రీ--నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు కూడా వెలిగల్లు ప్రాజెక్టుకు చేరుతున్నందున నీటి కొరత ఏమాత్రం లేదని స్పష్టం చేశారు.మంత్రి ఆదేశాల ప్రకారం ఇకముందు కూడా అవకాశం ఉన్న ప్రతి చెరువును తప్పనిసరిగా నింపుతామని తెలిపారు. కావున ముందుగా తమ చెరువుకే నీరు ఇవ్వాలన్న పోటీలు,పంతాలు వద్దని, నీరు అయిపోతుందన్న భయం అవసరం లేదని రైతులు, ప్రజలకు సూచించారు.కొంత ఆలస్యం జరిగినా, నీరు వెళ్లే అవకాశం ఉన్న ప్రతి చెరువును నింపడం జరుగుతుందని హామీ ఇచ్చారు.ఈ క్రమంలో నాయకులు,రైతులు అందరూ సంయమనం పాటించి ప్రాజెక్టు అధికారులకు సహకరించాలని కోరారు.అయితే కొందరు వ్యక్తులు అనధికారంగా నీటిని మళ్లించడం, ప్రాజెక్టు గేట్లకు నష్టం కలిగించడం,కాలువలకు గండ్లు కొట్టడం వంటి అక్రమ చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.ఇలాంటి చర్యలను ఉపేక్షించవద్దని మంత్రిగారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.ఇకపై అక్రమంగా నీటిని మళ్లించే వారు,ప్రాజెక్టు గేట్లు, కాలువలకు నష్టం కలిగించే వారు, అలాగే వారికి సహకరించే జేసీబీ,హిటాచీ యజమానులపై కూడా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం,ప్రభుత్వ అధికారుల విధి నిర్వహణను అడ్డుకోవడం బెయిల్ లేని తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు.

# ఎన్టీ రామారావుకు బీటీయూఏపీ నాయకుల నివాళులు




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : ఆదివారం బహుజన టీచర్స్ యూనియన్ (బీటీయూఏపీ) సంఘ కార్యాలయంలో దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మేకల శివార్జున మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్టీ రామారావు ఎనలేని సేవలు అందించి, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. తెలుగు భాష పరిమళాలను ఖండాంతరాల వరకు వ్యాపింపజేసి, తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఎన్టీఆర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. తాను నిర్మించిన చిత్రాల ద్వారా గానీ, రాజకీయ రంగంలో గానీ సగటు మనిషి అభివృద్ధినే లక్ష్యంగా పనిచేసిన మహానుభావుడు ఎన్టీఆర్ అని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం పట్ల ఆయనకు ఉన్న ఆరాటంతో పాటు, ఉపాధ్యాయులకు చేసిన సేవలు, తెలుగు భాషపై ఉన్న అపారమైన అభిమానం శ్లాఘనీయమని పేర్కొన్నారు. తెలుగు వారి గుండె చప్పుడే ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఉద్యోగుల ఆదరణతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, ఉద్యోగుల పట్ల కుయుక్తులు పన్నడం సరికాదని హెచ్చరించారు. ఉద్యోగులు అన్నీ గమనిస్తున్నారని, వారి సంక్షేమం కోసం వెంటనే పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి, తక్షణమే ఐఆర్ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఐఆర్ ప్రకటించకుండా ఎన్ని తాయిలాలు ఇచ్చినా ఉద్యోగుల్లో అసంతృప్తి తీరదని అన్నారు. 2022 జూలై నుంచి ఇప్పటివరకు సరెండర్ లీవుల బిల్లులు సర్వీస్ రిజిస్టర్లలో నమోదైనా మంజూరు చేయకపోవడం అత్యంత దారుణమని విమర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. సుదర్శన్ బాబు, రాష్ట్ర కోశాధికారి ఏ. రాజబాబు, కడప జిల్లా అధ్యక్షుడు గంగరాజు, కార్యవర్గ సభ్యులు బేరి ప్రేమ్ సాగర్, జయరాముడు, కట్టా గంగాధర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలకు ఆరాధ్య దైవం ఎన్టీఆర్



గాలివీడు,మేజర్ న్యూస్; తెలుగు ప్రజలందరికీ ఆరాధ్య గా నందమూరి తారక రామారావు మారారని మండల టిడిపి అధ్యక్షుడు పురం ఎం కుమార్ రెడ్డి కొనియాడారు. ఆదివారం స్థానిక గేటు సమీపంలో మూడు రోడ్ల కోడలు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆర్భవించిన ఆరు నెలల లోపల అధికారంలోకి వచ్చిన ఘనత ఎన్టీఆర్కి దక్కుతుందని తెలిపారు. ఎన్టీఆర్ తోని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పథకాలు మొదటిసారిగా ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు ఫరీద్ భాష, మహమ్మద్ రియాజ్, శ్రీనివాసరాజు, మాజీ ఎంపీటీసీలు రెడ్డి ప్రసాద్ రెడ్డి, శేషారెడ్డి, టిడిపి నాయకులు మందపాటి రవీంద్రబాబు, కాల్వపల్లి రామ్మోహన్ నాయుడు, గీదర ధర్మారెడ్డి, మాజీ వ్ఫ్ బోర్డ్ నెంబర్ మహబూబ్ బాషా, ఉదయ్ కుమార్, సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సిటిఎం క్రాస్ రోడ్డు వద్ద ఎన్టీఆర్ వర్ధంతి



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : విశ్వవిఖ్యాత నటసార్వభౌమ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,పేదప్రజల పక్షపాతి,తెలుగు వారి ఖ్యాతిని నలుదిశలా వ్యాపింప చేసిన దివంగత నేత నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మదనపల్లె రూరల్ మండలం,సీటీఎం క్రాస్ రోడ్డులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తెలుగుదేశం పార్టీ మదనపల్లె రూరల్ మండల అధ్యక్షుడు దేవరింటి శ్రీనివాసులు,తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ చల్లా శ్రీనివాసులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చల్లా నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి సభలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓసూరి కిరణ్ కుమార్,మదనపల్లి మండల అధ్యక్షులు తరిగొండ వెంకటరమణారెడ్డి మరియు ఎన్డీఏ కూటమి నాయకులు మాజీ సర్పంచ్ డాకరాజు రెడ్డి రాంప్రసాద్,తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షులు మిట్టపల్లి రాజు,జనసేన నాయకులు దిలీప్,గంగరాజు,డాక్టర్ చంద్ర,రుద్రం శంకర్ రెడ్డి,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటారన్నారు.ఎన్టీఆర్ పాలన నేటి పాలకులకు ఆదర్శమని,ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని పిలుపునిచ్చారు.

## ముద్దనూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



ముద్దనూరు మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ముద్దనూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగిందని ముద్దనూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శివరామి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్ నాయుడు, చంద్రబాబుళ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నట్లు వివరించారు.

## విశ్వవ్యాప్తమైన మన కూచిపూడి" - ఆచార్య పుత్తా పద్మ



కడప టౌన్, మేజర్ న్యూస్: తెలుగు గడ్డమీద పుట్టిన కూచిపూడి భారతదేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలో తెలుగు వారి కీర్తికి తలమానికమని చెప్పడంలో అతిశయోక్తి లేదని యోగివేమన విశ్వ విద్యాలయం రిజిస్టార్ ఆచార్య పుత్తా పద్మ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం,రాజ్యలక్ష్మి నాగరాజన్ సంస్కృతి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శాస్త్రీయ నృత్య పోటీల బహుమతి ప్రధానోత్సవ సభ జరిగింది. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పుత్తా పద్మ మాట్లాడుతూ ఆంధ్ర సంస్కృతికి గల విశిష్ట సంపత్తిలో కూచిపూడి నాట్యం అగ్రగణ్యమన్నారు.ఈనాటికి కూచిపూడి ప్రదర్శనలు ఆనందాన్ని కలిగిస్తున్నాయని,ఆంధ్రుల నృత్య కళ వైభవాన్ని దశదిశల వ్యాపింపజేస్తున్నాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన వైఎస్ఆర్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ప్రసంగిస్తూ గత 50 సంవత్సరాలుగా రాయలసీమలో నృత్య ప్రదర్శనలు బాగా జరుగుతున్నాయని, కొందరు నాట్యాచార్యులు, నాట్యాచారిణులు అనేక సంస్థల నేర్పరిచి నృత్య శిక్షణ ఇస్తున్నారన్నారు.ఈ సంస్థలన్ని నృత్య కళాభివృద్ధికి కృషి చేయడం శుభ పరిణామని తెలిపారు.ప్రసిద్ధ నాట్యాచార్యులు నటరాజ కృష్ణమూర్తి రాజు మాట్లాడుతూ గతంలో నేను కడపలో శోభా కళామందిర్ అనే నృత్య సంస్థ ను నెలకొల్పి వేలాదిమందిని నృత్య కళాకారులుగా తీర్చిదిద్దానని,ప్రముఖ సినీ తార వై విజయ వంటి వారు నా దగ్గర నృత్య శిక్షణ పొందారని చెప్పారు.ప్రసిద్ధ నృత్య కారుణి కోడూరు సుమన తన ప్రసంగంలో లలిత కళల్లో సమాహార కళ గా ప్రసిద్ది చెందిన నాట్యం చాలా విశిష్టమైందని శాస్త్రీయంగా దీన్ని అభ్యసించాలని, అప్పుడే ఆ కళకు సంపూర్ణమైన న్యాయం జరుగుతుందన్నారు. రవితేజ డాన్స్ అకాడమీ డైరెక్టర్ నృత్యకారుణి చల్లా హిమ హారతి నాట్య గురువులైన మా నాన్న జగజీవన్ రావు వారసత్వానికి కొనసాగింపుగా సంస్థ ఏర్పాటు చేసి అనేకమందికి నాట్య శిక్షణ ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కార్యక్రమం లో అతిథులందరూ నృత్య పోటీల్లో విజేతలైన గజ్జల లశుష రెడ్డి, సోమలరాజు బ్రాహ్మన్య లాలస,గౌరిగ అంజలి, బి నివేదిత, జ్ఞాన శ్రీ,మల్లారపు ప్రణవి, చింతల విష్ణు ప్రియలకు జ్ఞాపిక, సర్టిఫికెట్ లు అందజేశారు. చల్లా హిమ హారతిని ఆమె శిష్యుల సమక్షంలో ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏసుదాసు, శ్రీదేవి, కళాకారులు పాల్గొన్నారు.

## జనం గుండెల్లో గుడి కట్టుకున్న నాయకుడు ఎన్టీఆర్



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్. జనం గుండెల్లో గూడు కట్టుకున్న నాయకుడు ఎన్టీఆర్ అని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మండల తెదేపా కార్యాలయంలో పూలమాలవేసి ఆయనకు నివాళులర్పించారు. అంతకుముందు కాకతీయ అన్నదాన సత్రంలో ఈ మధ్యనే ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రారంభించిన 10:30 అడుగుల భారీ ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలతో అన్న సత్ర నిర్వాహకులు గద్దె కాశయ్య తో పాటు తెదేపా నాయకులు నివాళులర్పించారు.. అంతం ఐదు రోడ్ల కోడళ్ళు తెదేపా సానుభూతిపరులు ఎన్టీఆర్ అభిమానులు హొటల్ ప్రసాదు ఖాదర్ దస్తగిరిలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కాణాల మల్లికార్జున్ రెడ్డి సొసైటీ ప్రెసిడెంట్ సాంబశివరెడ్డి పోల్ రెడ్డి శ్రీనివాసరెడ్డి పూజా శివ పలువురు నాయకులు ఉన్నారు.

## సంక్రాంతి సంబరాల చివరి రోజు శిల్పారామంలో కళాప్రదర్శనల సందడి



కడప రిమ్స్ మేజర్ న్యూస్: సంక్రాంతి సంబరాలలో భాగంగా శిల్పారామంలో చివరి రోజున నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చదిపిరాలకు చెందిన బుజ్జిబాబు బృందం చిన్నపిల్లలతో నిర్వహించిన బ్యాండ్ ప్రదర్శన అబ్బురపరిచే విధంగా, కనువిందుగా నిలిచింది. ఒకరి మీద ఒకరు ఎక్కుతూ బ్యాండ్ మోగిస్తూ ప్రదర్శన ఇవ్వగా, ఆ దృశ్యాలను చూసిన ప్రేక్షకులు కళ్ళు ఆర్పకుండా తిలకించారు. అనంతరం మిస్ప వారి సహకారంతో పులివెందులకు చెందిన ఎస్కే డాన్స్ అకాడమీ, కడప నగరానికి చెందిన కిషోర్ డాన్స్ అకాడమీ బృందాలు పల్లె జానపదాలు, శాస్త్రీయ నృత్యాలు, సినీ నృత్యాలతో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాయి. ఒకరి మించి ఒకరు ప్రతిభ చూపడంతో కళావేదిక ప్రేక్షకుల చప్పట్లతో మార్మోగింది. ఈ మొత్తం కార్యక్రమం శిల్పారామం పరిపాలన అధికారి ఎస్. కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడింది.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు 20 నుంచి దరఖాస్తుల కార్స్ బాలబాట ద్వారా చేపించండి



కలసపాడు మేజర్ న్యూస్ :కలసపాడు లో కడప జిల్లా కోఆర్డినేటర్ ఓసూరి రాజు అధ్యక్షన కర్నూల్ ప్రకాశం జిల్లాల రీజినల్ కోనేటార్ల మీటింగ్లో డిప్యూటీ డైరెక్టర్ అమర్నాథ్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లో 2026-27 సంవత్సరానికి సంబంధించి ఈనెల 20 వ తేదీ నుంచి ఫిబ్రవరి 19వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని కార్స్ బాలబాట ద్వారా కడప కర్నూల్ ప్రకాశం జిల్లాలకు సంబంధించిన విద్యార్థి విద్యార్థులకు అప్లై చేపించాలని వారు తెలిపారు . డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లో 5వ తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్లో కొత్త ప్రవేశాల కోసం, అలాగే 6 నుండి 10వ తరగతులలో ఉన్న ఖాళీలకు అర్హులైన బాలురు, బాలికలు దరఖాస్తులు చేపించాలని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో కడప జిల్లా కోఆర్డినేటర్ ఓసూరి రాజు నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ ఇల్లూరి జాన్సన్ ప్రకాశం జిల్లా రాజు ఓబయ్య పాల్గొన్నారు

## మూడు దశాబ్దాలు గడిచిన చెరగని ఎన్టీఆర్ చరిష్మా



కడప టౌన్, మేజర్ న్యూస్: టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ ,లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎక్స్ నెంబర్ లయన్ పటాన్ ఖాదర్బాషా లు ఆదివారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముప్పై సంవత్సరాలు గడిచిన ఎన్టీఆర్,ఎంటివోడు, అన్న గారు అనే పదాలు ప్రజలు గుర్తు పెట్టు కొని వున్నారు అంటే బ్రతికున్నప్పుడే ప్రజల ఆత్మ గౌరవంకోసం, ఉనికి కోసం అండగా నిలబడ్డారని టహఅన్నారు. సమాజం, కుటుంబం ఎలా ఉండాలో తన చిత్రాల ద్వారా నటించి ప్రజలు ఆచరించే విదంగా చేశారన్నారు.బడుగు వలహీన వర్గాలకు రాజకీయా ప్రాధాన్యత, మహిళకు ఆస్తీ లో హక్కు, త్రాగు నీరు, సాగునీరు కు ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం, ఢిల్లీ వారి నుండి తెలుగువారి ఆత్మగౌరవం నిలబెట్టడం,తన పౌరానిక చిత్రాలతో ప్రజల హృదయాలలో స్థిరంగా నిలిచిన ఎన్టీఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ అమానుల్లా,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, రాయల్ కరీముల్లా, పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాలు గడిచినా చెరగని చరిష్మా ఎన్టీఆర్‌దే

### టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్



**కడప, మేజర్‌న్యూస్:** ముప్పై సంవత్సరాలు గడిచినా ఎన్టీఆర్, ఎంటివోడు, అన్నగారు అనే పదాలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్రగా నిలిచిపోయాయని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. ప్రజలు గుర్తుపెట్టుకునే స్థాయిలో ఆయన నిలిచారు అంటే అధికారంలో ఉన్నప్పుడే ప్రజల ఆత్మగౌరవం, ఉనికి కోసం అడ్డంగా నిలబడ్డ నాయకుడని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా కడప ఎన్టీఆర్ సర్కిల్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మన్నూర్ అక్బర్ మాట్లాడుతూ, సమాజం ఎలా ఉండాలి కుటుంబ విలువలు ఎలా ఉండాలి అనే విషయాలను తన సినిమాల ద్వారా ప్రజలకు చూపించి వారు ఆచరించేలా చేసిన మహానటుడు ఎన్టీఆర్ అని అన్నారు. తనను అంతగా ఆదరించి కుటుంబ సభ్యుడిగా భావించిన తెలుగువారికి న్యాయం చేయాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చి పేద ప్రజలకు గూడు, గుడ్డ కల్పించి గౌరవంగా జీవించే అవకాశం కల్పించారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం, మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించడం, తాగునీరు, సాగునీటి కోసం అనేక ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం, ఢిల్లీ స్థాయిలో తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం వంటి అనేక సంస్కరణలతో ఎన్టీఆర్ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. పౌరాణిక పాత్రల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు ఎన్టీఆర్ అని మన్నూర్ అక్బర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, రాయల్ కరిముల్లా, జై కే యూత్ పటాన్, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# అధికమద్యం సేవించి ఇద్దరు మృతి

### దర్యాప్తు చేస్తున్న డిఎస్పి కృష్ణమోహన్



పీలేరు మేజర్‌న్యూస్: పీలేరు నియోజకవర్గం కె.వి పల్లి మండలం, బండ వడ్డీపల్లిలో అధిక మద్యం సేవించి ఇద్దరు మృతి చెందినట్లు రాయచోటి డిఎస్పి ఎం.ఆర్. కృష్ణ మోహన్ పీలేరు సిఐ కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ వడ్డేపల్లికి చెందిన ఆరుగురు యువకులు మనీ, పుష్ప రాజ్, శ్రావణ్, వేణుగోపాల్, అభిషేక్, శివమణి, సంక్రాంతి పండుగ సం దర్భంగా గర్నిమిట్ట ప్రభుత్వ మద్య దుకాణంకు వెళ్లి బడ్వైజర్ బీరు బాటిల్స్ 19 కొనుగోలు చేశారు. గత రెండు రోజులుగా వారు త్రాగుతూ వచ్చారు బండవడ్డీపల్లికి సమీపంలోని గుట్టపై వెళ్లి ఈ 19 బాటిల్స్ త్రాగారు అధిక మద్యం సేవించడంతో అందులో ఉన్న మనీ పుష్ప రాజ్లుకు మత్తు ఎక్కువ కావడంతో అస్వస్థతకు గురి కావడంతో ఇద్దరినీ పై నలుగురు గర్నిమిట్ట ప్రైవేట్ వైద్యశాలకు తీసుకెళ్లారు. అందులో మనీ అనే వ్యక్తి యొక్క ఆరోగ్యం తీవ్రంగా ఉండడంతో పీలేరుకు తీసుకెళ్లమని సలహా ఇచ్చారు పై నలుగురు ఇద్దరిని శశి హాస్పిటల్ కి తీసుకెళ్లారు అక్కడ పరీక్షించిన డాక్టర్ మనీ మృతి చెందినట్లు పుష్ప రాజుని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లామని తెలియజేశారు. పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పుష్పరాజ్ మృతి చెందినట్లు డిఎస్పి కృష్ణమోహన్ తెలిపారు. వీరిద్దరి పంచనామా ఆదివారం జరిగింది మృతులు ఇద్దరూ సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా ఉన్నారు. ఆ మనీ తండ్రి నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పి కృష్ణమోహన్ తెలిపారు. ఈ సమావేశంలో పీలేరు సిఐ యుగంధర్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తండ్రి ఆస్తిలో కూతుర్లకు సమాన హక్కు కల్పించిన మహనీయుడు నందమూరి తారక రామారావు

### టిడిపి ఎస్సీ సెల్ సభ్యులు మిద్దె మురళి, అంబకపల్లి మునేయ్య



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** స్థానిక పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలతో కలిసి ఎన్టీఆర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించడం జరిగింది. మునెయ్య. మిద్దె మురళి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించి, తెలుగు ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తి చేశారు. దేశ రాజకీయాల్లో తెలుగు వాళ్ళు తీసిపోరని, ఢిల్లీ గద్దె మీద తెలుగు బిడ్డను కూర్చో పెట్టేందుకు రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇచ్చారు. పేదలకు రూ.2కే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి, ప్రతి పేదవారి ఆకలి తీర్చిన "పేదల దైవం అన్న ఎన్టీఆరు. పేదవారి కోసం దేశంలోనే ప్రప్రథముగా పక్కా ఇళ్లు కట్టించిన ఘనత ఎన్టీఆర్ దే. వృద్ధాప్యంలో ఉన్నవారికి ఆసరాగా, భర్తను కోల్పోయిన మహిళలకు అండగా, దివ్యఅంగులకు చేయూతగా పెన్షన్లు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారే. బడికి వెళ్లే ఏ బిడ్డా ఆకలితో ఉండకూడదని "మధ్యాహ్న భోజన పథకం అమలు చేశారు. గురుకుల పాఠశాలలను ప్రారంభించి, పేద విద్యార్థులకు విద్యను అందించిన పేదల పెన్నిధి అన్న ఎన్టీఆర్ గారు. అధికారంలో బీసీలకు ఆనాడే 20% రిజర్వేషన్లు కల్పించి, బలహీన వర్గాలకు అధికారాన్ని చేరువ చేసిన ఘనత ఎన్టీఆర్ గారిదే. దళితులకు రాజకీయ రిజర్వేషన్లు యస్.సిలకు 14% నుంచి 15%, ఎస్టీలకు 4% నుంచి 6% వరకు పెంచారు. అలాగే మైనారిటీలకు రాజకీయంగా స్థానిక సంస్థలలో కో-ఆప్షన్ పదవులు కల్పించి, మైనార్టీ లకు రాజకీయ అవకాశాలు కల్పించారు. మహిళలకు ఆస్థిలో సమాన హక్కులు కల్పించి, "అన్నా" అనే పదానికి నిర్వచనం చెప్పిన మహానుభావుడు ఎన్టీఆర్. మహిళా విశ్వవిద్యాలయం స్థాపించి, మహిళల విద్యాభివృద్ధికి కృషి చేశారు. వ్యవసాయ భూమికి శిస్తు రద్దు చేశారు. రైతాంగం తమ భూముల వివరాల కోసం రెవెన్యూ అధికారులపై ఆధారపడకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి, యాజమాన్య హక్కుని కల్పించారు. బ్రిటిష్ వారు వదిలి వెళ్ళిన తాలూకా వ్యవస్థను రద్దు చేసి, ప్రభుత్వ పరిపాలన ప్రజలకు అందుబాటులో ఉండాలని మండలాలు ఏర్పాటు చేసిన పరిపాలనా దక్షుడు అన్న ఎన్టీఆర్ గారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబా స్మృతి దినోత్సవ వేడుకలు

### విజయ, త్రివేణి, సౌమ్య



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రజాపిత బ్రహ్మ బాబా స్మృతి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఈశ్వరీయ విశ్వవిద్యాల యం నిర్వాహకులు విజయ, త్రివేణి, సౌమ్యలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఓం శాంతి భవనంలో బ్రహ్మబాబా విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. స్మృతి దినోత్సవానికి గుర్తుగా స్థానిక పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డితో కలిసి దీపాలను వెలిగించారు. నిరాకారి-మానవులు ఒక చేతన శక్తి ఆత్మ అని, నిర్వికారి-మనస్సులో చెడు ఆలోచనలు లేని స్థితి అని, నిరాహంకారి- మానవుడు తాను మాత్రమే చేయగలను, తాను లేకుండా ఏమి జరగదనే భావన నుంచి విముక్తి పొందాలని బాబా చెప్పిన గొప్ప విషయాలను వివరించారు.

# ముగిసిన సంక్రాంతి సంబరాల క్రీడా పోటీలు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నంద్యాల కొండారెడ్డి యువసేన ఆధ్వర్యంలో యోగి వేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్ నిర్వహించిన మన ఊరు మన ఎమ్మెల్యే సంక్రాంతి సంబరాలలో భాగంగా ఆదివారం అన్ని క్రీడా విభాగాలలో ఫైనల్ మ్యాచ్ లకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులకు క్రీడల విశిష్టతను తెలిపారు. అదేవిధంగా యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీలను విజయవంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన మిత్ర బృందానికి, కోచ్ లకు, క్రీడాకారులకు ధన్యవాదాలు తెలిపారు. ఫుట్ బాల్ క్రీడా విభాగంలో విన్నర్స్ అన్ స్టాపబుల్ రెబల్స్, రన్నరప్ షాడో స్ట్రైకర్స్, బాక్స్ క్రికెట్ లో కడప టీం విన్నర్స్, ప్రొద్దుటూరు టీం రన్నరప్, షటిల్ బ్యాడ్మింటన్ లో సాయి, యోగి విన్నర్స్, బాలాజీ, యోగేష్ రన్నరప్ గా నిలిచారు. కాగా వీరందరికీ మొమెంటోలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు బచ్చల వీర ప్రతాప్, తెలుగుదేశం పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఎస్ జబీబుల్లా, నంద్యాల హరినాథరెడ్డి, ఐదో వార్డ్ కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ సభ్యుడు వెంకటప్పగారి సుధాకర్, కోర్రపాడు రామచంద్రారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, రిటైర్డ్ ఎస్సై శంకర్, మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, తలారి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కవచరహిత యుద్ధం ప్రమాదమేనని తెలిపే పుష్పగిరి శిల్పం

### శిరస్త్రాణం అవసరాన్ని శతాబ్దాల కిందటే తెలిపిన శిల్పకళ - పుష్పగిరి చెన్నకేశవస్వామి ఆలయంలో అరుదైన కుడ్యశిల్పం



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో ప్రసిద్ధ దక్షిణకాశీ, పంచనదీ క్షేత్రంగా పేరుగాంచిన పుష్పగిరిలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ గోడపై ఉన్న అరుదైన కుడ్యశిల్పం యుద్ధాలలో కవచం, శిరస్త్రాణం ధరించకపోతే ప్రమాదం తప్పదనే విషయాన్ని శతాబ్దాల కిందటే తెలియజేస్తోందని రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ఆదివారం విలేకరుల ద్వారా తెలిపారు, యుద్ధాలలో పాల్గొనే వీరులు తమ శరీర భాగాలను రక్షించుకోవడానికి ఇనుము, ఉక్కు వంటి లోహాలతో తయారు చేసిన కవచాలు ధరించేవారని, అవి ప్రాణరక్షణకు ఎంతగానో ఉపయోగపడేవని తెలిపారు, నేటి కాలంలో ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించకపోతే ప్రమాదం తప్పదని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లే, ఆనాటి శిల్పులు తమ అద్భుత శిల్పకళా నైపుణ్యంతో ఈ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు, ఈ కుడ్యశిల్పంలో ఎడమ వైపున ఇద్దరు యుద్ధ వీరులు ఉన్నారని తెలిపారు, మొదటి వీరుడు తన కుడిచేతిలో ఖడ్గాన్ని పట్టుకొని నేలపై ఉంచినట్లు, ఎడమచేతితో మరో వీరుడి కేశాలను పట్టుకున్నట్లు, కాళ్లను వంచిన భంగిమలో చిత్రీకరించారన్నారు, చెవుల్లో పెద్ద కుండలాలు, ఎడమచేతిలో కేయూరం స్పష్టంగా కనిపిస్తాయని చెప్పారు, రెండవ యుద్ధ వీరుడు తన కుడిచేతిలోని ఖడ్గంతో మొదటి వీరుడి పార్శ్వ ఉదరంలో పొడిచినట్లుగా శిల్పకారులు చెక్కారని వివరించారు, అతని చేతుల్లో కేయూరాలు, మురుగులు, యజ్ఞోపవీతం, కంటి, శేరు, చెవులకు పెద్ద కుండలాలు, తలను కుడి వైపుకు స్వల్పంగా వంచిన భంగిమ, ఎడమచేతిని పైకి ఎత్తిన తీరును అద్భుతంగా ఆవిష్కరించారన్నారు, ఈ ఇద్దరి పక్కనే కుడివైపున మరో యుద్ధ సైనికుడిని సమపాద స్థితిలో నిలబెట్టి, అతని దేహాన్ని పూర్తిగా కవచంతో కప్పినట్లుగా చూపించారని తెలిపారు, ఆ కవచంపై నిలువు, అడ్డ గీతలు, వాటి మధ్య వలయాల అలంకరణ కనిపిస్తుందని చెప్పారు, అతడు తన కుడిచేతిలో ఖడ్గాన్ని భుజం వైపున ఉంచినట్లుగా ఉండటం శిల్పుల ప్రతిభకు నిదర్శనమన్నారు, చెవుల్లో పెద్ద కుండలాలు, తలపై చిన్నపాటి శిరస్త్రాణం ధరించినట్లు స్పష్టంగా కనిపిస్తుందని వివరించారు, ఈ కుడ్యశిల్పం ద్వారా కవచం, శిరస్త్రాణం లేకుండా యుద్ధంలో పాల్గొనడం ఎంత ప్రమాదకరమో ఆనాటి శిల్పులు స్పష్టంగా తెలియజేశారని, ఇది పుష్పగిరి శిల్ప సంపదలో ఒక అరుదైన, విశిష్టమైన నిదర్శనమన్నారు..